
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20 రాజన్న సిరిసిల్ల

శుక్రవారం | 4-8-2017

ఒకే రోజు 10 లక్షల మొక్కలు నాటే లక్ష్యం..

- 5న మెగా ప్లాంటేషన్లకు ఏర్పాట్లు
- ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములు చేయాలి
- జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

3

మురుగునీటితో సావాసం..

- సమస్యల వలయంలో చిన్న బోనాల 'గురుకులం'

◆ సిరిసిల్ల రూరల్

10,11



చిన్న బోనాల గురుకులంలో పనిచేయని బోరు



కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు (ఫైల్)

శుభ ప్రదం.. వరలక్ష్మీ వ్రతం

- జిల్లాలో సామూహిక కుంకుమార్చనలకు ఏర్పాట్లు
- నేడు వ్రతానికి సిద్ధమౌతున్న ఆడపడుచులు



శ్రావణమాసంలో పున్నమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఆచారం. వరలక్ష్మీ వ్రతం చేస్తే లక్ష్మీదేవి ధనం, భూమి, విద్య, ప్రీతి, కీర్తి, శాంతి, తృష్టి, పుష్టి, మొదలైన అష్ట ఐశ్వర్యాలను ఇస్తుందని నమ్ముతారు. నేడు ఈ వ్రతాన్ని చేసుకోవడానికి మహిళలందరూ సిద్ధమయ్యారు. కుంకుమ పూజలు పెద్ద ఎత్తున చేసేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

20

విద్యా 'హక్కు' లేదా..?

- పేదలకు దక్కని ప్రైవేట్ ప్రవేశం
- ప్రైవేటు పాఠశాలల్లో బలహీన వర్గాలకు అందని ఉచిత విద్య
- అమలుకు నోచుకోని విద్యాహక్కు చట్టం
- ఊసేలేని 25 శాతం సీట్ల కేటాయింపు
- అమలైతే వేలాది మంది విద్యార్థులకు లబ్ధి





ఎన్ని కోర్టులు చెప్పినా, ప్రభుత్వాలు కోరుతున్నా సరే ప్రైవేటు విద్యా సంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు దక్కడం లేదు. విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తుంగలో తొక్కుతున్నాయి. ఈ చట్టం ప్రకారం అనాథలు, ఎయిడ్స్ బాధితులకు ఐదు శాతం, గిరిజనులకు 4 శాతం, బీసీలకు 6 శాతం, ఎస్సీలకు 10 శాతం సీట్లను కేటాయించాలి. విద్యార్థుల ఎంపిక విద్యాశాఖ అధికారులు, పాఠశాల యాజమాన్యం నిర్వహణ కమిటీ సమక్షంలో ఎంపిక చేయాలి. కానీ ఈ చట్టం ఎక్కడా అమలు కావడంలేదు. పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం వైఫల్యం పేద విద్యార్థులకు శాపంగా మారింది.. ఇక కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా వేల ఫీజులు తీసుకుంటున్నా అడిగే నాథుడే లేకుండా పోయారు. ఈ చట్టం కార్యరూపం దాల్చితే జిల్లాలో వేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరే అవకాశం ఉన్నా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదు.

◆ వేములవాడ టౌన్

9



నేరెళ్ల బాధితులను పరామర్శిస్తున్న మురళీధర్‌రావు

ఇదేనా.. బంగారు తెలంగాణ..?

- ప్రజలు కావాలో.. ఇసుక మాఫియా కావాలో ప్రభుత్వం తేల్చుకోవాలి
- మంత్రి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు
- నేరెళ్ల బాధితులకు పరామర్శ

◆ వేములవాడ

8

కాంగ్రెస్ వర్సెస్ టీఆర్ఎస్..

- నేరెళ్ల, ముస్తాబాద్ ఘటనలపై పోటాపోటీగా ధర్నాలు
- ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న టీఆర్ఎస్ నాయకులు
- కాంగ్రెస్, టీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం
- జిల్లాలో సద్దుమణగని ఇసుక లొల్లి

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

3

మహిళా ఉద్యోగులకు
స్వీయ రక్షణ అవసరం

జగిత్యాల టౌన్ : అత్యాచార ఉదంతాల దృష్ట్యా తమ రక్షణపై మహిళా ఉద్యోగుల్లో ఆందోళన తీవ్రమైంది. ప్రధానంగా రాత్రి వేళల్లో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగినిలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. స్వీయ రక్షణ కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

వ్యక్తిగత జాగ్రత్తలు :
వ్యక్తిగతంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం అవసరమే. ఆపదల సమయంలో సాయం కోరటానికి పోలీస్‌స్టేషన్‌లు, బంధువులు, స్నేహితులు ఆఫీస్ సెక్యూరిటీ సిబ్బంది తదితరుల నెంబర్లు సెల్‌లో ఫీడ్ చేసి ఉంచుకోవాలి. స్వీయ రక్షణ విద్యలు నేర్చుకుని ఉంటే మంచిది. అపరిచితులకు, అవసరం లేదనుకునే వారికి సెల్ నెంబర్ ఇవ్వద్దు. ఆఫీసుకు వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు జనం తిరుగాడే మార్గాల్లోనే ప్రయాణించాలి. వ్యక్తిగత వాహనాలు లేనప్పుడు ప్రజా రవాణా వాహనాల్లోనే ప్రయాణించాలి. ఆఫీసులో ఆలస్యమైతే ఇంటికి ఫోన్ చేసి చెప్పడం మంచిది. బంగారు ఆభరణాలు ధరించి ఆఫీసుకు వెళ్లొద్దు. ఆపద సమయాల్లో దుండగుల కంట్లో కారం చల్లడానికి కారంపొడి కూడా దగ్గర ఉంచుకోవాలి.

ఉద్యోగ పర్వం

వేధింపుల నిరోధక కమిటీ :
మహిళ ఉద్యోగులను లైంగిక వేధింపుల నుంచి రక్షించేందుకు ప్రతి సంస్థలో వేధింపుల నిరోధక కమిటీ ఉంటుంది. ఈ కమిటీకి చట్టపరమైన కొన్ని అధికారాలు ఉన్నాయి. వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను ఈ కమిటీ దృష్టికి తీసుకువెళ్లాలి. వేధింపుల నిరోధక కమిటీలో మహిళ సభ్యులు తప్పక ఉంటారు. మీ సమస్యను వారితో స్వేచ్ఛగా చెప్పుకునే వీలుంది. కమిటీ లేని కార్యాలయాల్లో, సంస్థల్లో ఉద్యోగినులే చొరవ తీసుకుని కమిటీ ఏర్పాటు చేయించుకోవాలి. ఇంకా మహిళ కమీషన్, మానవ హక్కుల కమీషన్‌వంటి అధికారిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకోవచ్చు.

యాజమాన్యాల బాధ్యత :
మహిళ ఉద్యోగుల రక్షణ బాధ్యత యాజమాన్యాలకు, కార్యాలయాల అధిపతులకు ఉంటుంది. రాత్రి డ్యూటీలు, తెల్లవారు జామున డ్యూటీలు మహిళ ఉద్యోగులకు వేయకూడదన్న నిబంధనలు ఉన్నాయి. ఐటీ కంపనీలు, కాల్ సెంటర్లువంటి వాటిలో మహిళలకు రాత్రి డ్యూటీలు వేసినా వారిని క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత యాజమాన్యాలకు ఉంటుంది. ఆస్పత్రుల్లో రాత్రి డ్యూటీ చేసే నర్సులకు, లేడీ డాక్టర్ల రక్షణకు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసే బాధ్యత ప్రధాన వైద్య అధికారులకు ఉంటుంది.

పోలీసుల బాధ్యత :
ప్రతి కార్యాలయంలోనూ, సంస్థల్లోనూ పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు ప్రకటించి, ఎలాంటి ఆపద ఎదురైనా నిర్భయంగా తమకు ఫోన్ చేయాలని సూచించాలి. మహిళలపై వేధింపులకు పాల్పడితే ఎలాంటి శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందో తెలియజేసే బోర్డులను కార్యాలయాల్లో, సంస్థల్లో, ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేయడం వలన చాలా ఉపయోగం ఉంటుంది.

మనోధైర్యం కోల్పోవద్దు
ఉద్యోగ జేఏసీ జగిత్యాల జిల్లా గౌరవాధ్యక్షుడు హరి అశోక్‌కుమార్



ఉద్యోగినులు మనోధైర్యం కోల్పోవద్దు. కొంచెం ధైర్యం, ఇంకొంచెం అప్రమత్తత ఉంటే చాలు. రక్షణ అంశాలను దృష్టిలో పెట్టుకుని ఏ ఆందోళన లేకుండా ఉద్యోగం చేసుకోవచ్చు.

బ్యాంక్ లాకర్ కీ మిస్సయిందా?



● ఇందుకోసం ఉందో అవకాశం ● లాకర్ బ్రేక్ ఛార్జీ చెల్లించాలి

జగిత్యాల అర్బన్ : దొంగతనాలు పెరుగుతుండటంతో ఇంట్లో విలువైన వస్తువులు దాచుకోవడానికి ప్రజలు భయపడుతున్నారు. సురక్షితమైన బ్యాంకు లాకర్ సదుపాయం కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఆభరణాలు, విలువైన వస్తువులు, పత్రాలను బ్యాంక్ లాకర్‌లో దాచుకుంటున్నారు. లాకర్ కేటాయించేటప్పుడు ఖాతాదారులకు బ్యాంకు అధికారులు ఒక తాళం చెవి ఇస్తారు. మరొక తాళం చెవి అకౌంటెంట్, బ్యాంక్ మేనేజర్‌ల వద్ద ఉంటుంది. ఈ రెండు తాళం చెవులు ఉంటే తప్ప లాకర్ ఓపెన్ కాదు. అయితే బ్యాంక్ అధికారులు ఇచ్చిన తాళం చెవి పోతే కొత్త తాళం చెవి కోసం ఏమి చేయాలని చాలా మంది ఇబ్బందులు పడుతుంటారు. లాకర్ కీ పోతే ఎలా పొందాలనే సమాచారం 'మీకోసం'...

ఖాతాదారుడిదే బాధ్యత...
బ్యాంక్ లాకర్‌లో ఉండే వస్తువులను క్రమ పద్ధతిలో పెట్టుకోవడం, లాకర్ తాళం చెవి జాగ్రత్తగా భద్రపరుచుకోవడం ఖాతాదారుడి బాధ్యత. పొరపాటున వల్ల లాకర్ తాళం పోయినప్పుడు, లాకర్‌లోని వస్తువులు పోతే అందుకు బ్యాంక్ ఎలాంటి బాధ్యత తీసుకోదు. లాకర్ కేటాయింపునకు సంబంధించిన ఒప్పంద పత్రాల్లోనే ఈ విషయం స్పష్టంగా ఉంటుంది.



లాకర్ బుక్‌లో సంతకం...
లాకర్ ఓపెన్ చేసే ప్రతిసారి ఖాతాదారుడు బ్యాంక్ లాకర్ బుక్‌లో సంతకం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత బ్యాంక్ సిబ్బంది వచ్చి తమ వద్ద ఉన్న తాళం చెవి, ఖాతాదారుడి వద్ద ఉన్న తాళం చెవితో లాకర్‌ను ఓపెన్ చేస్తారు. ఇలా రెండు కీలు ఉపయోగిస్తేనే లాకర్ ఓపెన్ అవుతుంది. ఒకవేళ పోయిన లాకర్ కీ ఎవరైనా తస్కరించిన సందర్భంలో దొరికిన వ్యక్తిని గమనించకుండా ఏమరపాటుగా బ్యాంక్ సిబ్బంది ఖాతాదారుడి పూర్తి వివరాలు చెక్ చేయకుండా ఓపెన్ చేస్తే అందుకు బ్యాంక్ అధికారుల బాధ్యత ఉండదు. ఒక ఖాతా లాకర్‌కు ఇద్దరు, ముగ్గురు వరకు మాత్రమే లాకర్ తెరిచే సభ్యులుగా అధికారులు అనుమతిస్తారు. ముందుగా లాకర్ కీ పోయిన వెంటనే సంబంధిత బ్యాంక్ అధికారులకు తెలియజేయాలి. దీంతో ఆ లాకర్‌ను ఇక ఎవరు ఆపరేట్ చేయకుండా తగు చర్యలు చేపడుతారు. తాళం చెవి పోయిన విషయాన్ని బ్యాంక్‌కు తెలియజేసే సమయంలో మీ లాకర్ నెంబర్ లేదా కీ నెంబర్‌లను తెలియజేయాల్సి ఉంటుంది.



కొత్త తాళం చెవి కోసం రుసుం చెల్లించాలి...
ఖాతాదారుడు తన లాకర్ కీ పోయిన విషయాన్నిరాతపూర్వకంగా బ్యాంక్‌కు తెలియజేయగానే, బ్యాంక్ సిబ్బంది లాకర్ తయారు చేసిన కంపెనీ ప్రతినిధిని పిలిపించి ఖాతాదారుడి సమక్షంలోనే లాకర్ బ్రేక్ చేసి ఓపెన్ చేస్తారు. తర్వాత మరో తాళం చెవి ఇస్తారు. ఇందుకోసం ఆయా బ్యాంక్‌లను బట్టి రూ.250 నుంచి 1200 వరకు జరిమానా, సర్వీస్ ఛార్జీల కింద వసూలు చేస్తాయి. అలాగే లాకర్ బ్రేక్ చేసినందుకు, వచ్చిన వ్యక్తికి ఛార్జీలు, కొత్త తాళం చెవి ఇచ్చినందులకు మొత్తం కలిపి రూ.3 వేల వరకు ఖర్చవుతుంది. ఇదంతా జరుగడానికి చాలా సమయం పడుతుంది. కాబట్టి లాకర్ తీసుకున్న వారు కీ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

లాకర్ బ్రేక్ చేయాలంటే రుసుము చెల్లించాలి...
● గాజంగి వేణు, సహకార సంఘం బ్యాంక్ సీఈవో, జగిత్యాల



ఖాతాదారులకు కేటాయించిన కీ పోయినప్పుడు మళ్లీ కొత్త కీ కావాలంటే ముందుగా లాకర్ బ్రేక్ చేయాలి. ఇందుకోసం బ్యాంకుకు సమచారం ఇస్తే వారు లాకర్ తయారు చేసిన కంపెనీ ప్రతినిధిని పిలిపిస్తారు. ఖాతాదారుడి సమక్షంలో లాకర్ బ్రేక్ చేసి, మరో నూతన కీ అందజేస్తారు. లాకర్ కీ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండటం ఉత్తమం.

ధర్మపురి ఆలయ సమాచారం

ధర్మపురి శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో వసతి సౌకర్యాలు

ధర్మశాలలు (కాటేజీలు): (24గంటలకు)


1) ఎ/సి గదులు (బస్టాండ్ వద్ద)	రూ.750
2) నాన్ ఎ/సి గదులు (బస్టాండ్ వద్ద)	రూ. 400
3) ఎ/సి సూట్స్ (దేవాలయం వెనుక)	రూ. 750
4) టి.టి.డి వసతి గదులు	రూ. 150
5) ఎస్.ఆర్.ఆర్. ధర్మశాల వసతి గదులు	రూ. 150

హరిత హోటల్ (టూరిజం):

1) ఎ/సి గదులు	రూ. 1,050
2) నాన్ ఎ/సి గదులు	రూ 600

ఫోన్ నెంబర్లు:

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం	08724-273227
శ్రీలక్ష్మీ నరసింహ స్వామి సదన్	08724-273888
టీటీడీ ధర్మశాల	08724- 273253



దేవస్థానం కార్యనిర్వాహణాధికారి	: 9491000706
హరిత హోటల్ యూనిట్	: 8499830816

మఠం: ధర్మపురి శ్రీ మఠం

ధర్మపురికి చేరుకునే రోడ్డు మార్గాలు:
ఆదిలాబాద్ జిల్లా నుంచి రాయపట్నం ఎన్‌హెచ్ 63 మీదుగా, కరీంనగర్ నుంచి రాయపట్నం హైవే మీదుగా, నిజామాబాద్ నుంచి జగిత్యాలమీదుగా ఎన్‌హెచ్ 63పైన ధర్మపురి క్షేత్రానికి చేరుకోవచ్చు.

- ధర్మపురి

వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలి

● ఆకుల సత్యం, టీఎన్‌జీవోల సంఘం జగిత్యాల జిల్లా కమిటీ సభ్యుడు

జగిత్యాల టౌన్ : వైద్య ఆరోగ్య శాఖ, వైద్య విధాన పరిషత్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు, వైద్యులకు, సిబ్బందికి ఆరోగ్య కార్డులు జారీ చేయాలి. ఆగస్టు నుంచి వైద్య విధాన పరిషత్ ప్రత్యేక సంస్థగా కొనసాగడంతో వేతనాలను ట్రెజరీ ద్వారా చెల్లించడం లేదు. ప్రతి నెల జీతాలు ఆలస్యంగా వస్తున్నందున ఇబ్బందులు పడుతున్నాం. మొదటి తారీఖునే వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపాలి. బ్రిటీష్ కాలం నాటి సర్వీస్ రూల్స్ మార్చాలి. వైద్య, విద్య పరిషత్‌లో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరించాలి.



ఉద్యోగి వాయిస్

కాంగ్రెస్ వర్సెస్ టీఆర్ఎస్

● పోటాపోటీగా ధర్నాలు ● జిల్లాలో సద్దుమణగని ఇసుక లొల్లి



తాడూర్ వద్ద నాయకుల మధ్య వాగ్వాదం



తంగళ్లపల్లిలో నాయకులను నిలువరిస్తున్న పోలీసులు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : ఇసుక లారీలు మృత్యు శకటాలై ప్రజల ప్రాణాలు తీస్తుంటే ప్రభుత్వ చర్యల మాట ఎలా ఉన్నా కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల మధ్య యుద్ధం రాజుకుంది. జిల్లాలోని తంగళ్లపల్లి మండలం నేరేళ్ల గ్రామ శివారులో జూలై 2న హైదరాబాద్‌కు వెళ్తున్న ఇసుక లారీ ఢీకొని బానాపురం భూమయ్య మృత్యువాత పడ్డాడు. నేరేళ్లకు చెందిన భూమయ్య మృతి కంటే ముందు ఇసుక లారీలతో మరికొందరు మృతి చెందడంతో ఆగ్రహించిన నేరేళ్ల జిల్లెల్ల, రామచంద్రాపూర్ గ్రామాల ప్రజలు పది ఇసుక లారీలను దగ్ధం చేశారు. అమాయకులపై థర్డ్ డిగ్రీలాంటి చిత్రహింసలకు గురిచేశారని కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, వామపక్ష పార్టీలు, ఇతర ప్రజా సంఘాలు, తీవ్రంగా పరిగణించాయి. బాధితుల పక్షాన ఆందోళనకు దిగారు. చివరకు జైళ్లో ఉన్న బాధితులను బెయిల్‌పై విడిపించారు. అధికార పక్షం, ప్రభుత్వంపై ఇసుక మాఫియాను ఆరికట్టాలని ఆందోళనలు విమర్శలు చేస్తున్న క్రమంలో ఆగస్ట్ 2 బుధవారం ముస్తాబాద్ మండలం గన్నెవానిపల్లెలో గన్నె శంకరయ్య అనే రైతు ఇసుక లారీ ఢీకొని మృతిచెందాడు. టీఆర్ఎస్ నాయకులు ఇసుక లారీ కాంగ్రెస్‌నాయకుడికి చెందిందని గురువారం జిల్లాలోని గంభీరావుపేట, ముస్తాబాద్, మండలాల్లో ధర్నాలు నిర్వహించారు. వారికి పోటీగా కాంగ్రెస్ పార్టీ కూడా ధర్నాలకు దిగడంతో జిల్లాలో ఇసుక లారీల సమస్య రెండు పార్టీల మధ్య అస్త్రంగా మారింది. మరోవైపు ముఖ్యమంత్రి కేసీఆర్ బాధిత కుటుంబాల పక్షాన మాట్లాడకపోవడం, కాంగ్రెస్‌ను కేసుల పిశాచిగా మాట్లాడడంపై నిరసిస్తూ తంగళ్లపల్లి మండలం తాడూర్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి పూనుకున్నారు. కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మను దహనం చేస్తున్నారని తెలియడంతో తంగళ్లపల్లి నుంచి దాదాపు 50 మంది టీఆర్ఎస్ నాయకులు తాడూరుకు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. డీఎస్పీ చంద్రశేఖర్ బలగాలతో వచ్చి ఇరువర్గాలను పంపించి వేశారు. పోటాపోటీగా కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. మరోవైపు గన్నెవానిపల్లెలో ఇసుక లారీ ఢీకొని మృతిచెందిన శంకరయ్య సంఘటనపై కూడా కాంగ్రెస్ నాయకులు ఆందోళనలు చేపట్టే అవకాశం ఉందని భావించిన పోలీసులు ముస్తాబాద్ మండల కేంద్రంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ కంటే ముందే టీఆర్ఎస్ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహం వద్దకు ధర్నాకు దిగారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారి లారీ వల్లనే సంఘటన చోటు చేసుకుందని కాంగ్రెస్ పార్టీవారు రూ. 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలంటూ ఆందోళన చేపట్టారు. మరోవైపు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్‌కు చెందిన నాయకులు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కేటీఆర్ చిత్ర పటాన్ని దహనం చేసే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. టీఆర్ఎస్ నాయకుల గొడవ మాత్రం సామాన్య ప్రజల్లో మాత్రం తీవ్ర అసహనాన్ని కలిగిస్తోంది.

ఆందోళన..ఉద్రిక్తత

తంగళ్లపల్లి: దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడానికి యత్నించిన కాంగ్రెస్ శ్రేణులను టీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. తంగళ్లపల్లి మండల కేంద్రంలో తాడురు ఎక్స్ రోడ్డు వద్ద కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడానికి ఉద్రిక్తులవుతుండగా సమాచారం అందుకున్న టీఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకోని వాగ్వాదానికి దిగారు. ఓ పక్క పోలీసులు మరో వైపు టీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల హైడ్రామా.. టెన్షన్.. ఉద్రిక్తతతో వాతవరణం

ఒకే రోజు 10 లక్షలు మొక్కలు నాటే లక్ష్యం..

● 5న మెగా ప్లాంటేషన్‌కు ఏర్పాట్లు ● కలెక్టర్ కృష్ణభాస్కర్



మాట్లాడుతున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో ఈనెల 5న ఒకే రోజు 10 లక్షలు మొక్కలు నాటే లక్ష్యాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. గురువారం సిరిసిల్ల పొదుపు భవన్‌లో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ గ్రామస్థాయి అధికారులతో హరితహారంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలందరిపై బాధ్యత ఉందని అన్నారు. గ్రామ పంచాయతీల వారిగా ప్ర భుత్వం నిర్దేశించిన 40 వేల చొప్పున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆగస్టు 15లోగా ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో మూడో విడత హరితహారం ఆశించిన ప్రగతి కనిపించడంలేదని అన్నారు. రాష్ట్రంలో మెరుగైన స్థానంలో నిలువడానికి మరోసారి శనివారం మెగా ప్లాంటేషన్‌ను నిర్వహించేందుకు కార్యచరణ సిద్ధం చేశామని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వానికి సంబంధించిన 35 మంది ఉద్యోగులు మెగా ప్లాంటేషన్‌లో భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. నాటి ప్రతి మొక్కను సంరక్షించడానికి ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా భావించేలాగా సన్నద్ధం చేయాలని అన్నారు. అన్ని గ్రామాల్లో 51 మంది చొప్పున గ్రీన్ బ్రిగేడియర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కకు ట్రీ గార్డ్‌ను ప్రభుత్వ పరంగా అందించడం సాధ్యం కానందున అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిదులు, అధికారులు ముందుకు వచ్చి ట్రీగార్డ్‌లను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్ మాట్లాడుతూ మెగా ప్లాంటేషన్‌లో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయ్యే విధంగా చూడాలని మామిడి మొక్కలను కూడా పంపిణీ చేస్తున్నామని అన్నారు. నాటిన మొక్కలకు జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ ఉన్న నిధుల నుంచి రూ. 15వేల వరకు ఖర్చులకు వాడుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో శ్రీనివాస్, అనిల్‌కుమార్, శేఖర్, ఎఫ్ఆర్‌వో వేణుగోపాల్‌లు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే... ఇసుక అక్రమ రవాణాను బంద్ చేయించండి

● కాంగ్రెస్‌కు సమద్‌తో సంబంధం లేదు ● కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల ప్రాంత టీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే ఇసుక లారీల ప్రమాదాలపై ఈ ప్రాంత నాయకుడిని నిలదీసి ఇసుక అక్రమ రవాణాను బంద్ చేయించాలని, పోత్గల్ ఇసుక లారీ ఘటనలో నిజనిజాలు దాచి చనిపోయిన కుటుంబాల నోర్లు నొక్కేస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి సమద్‌కు సంబంధం లేదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. సిరిసిల్లలో గురువారం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ముఖం బాగా లేక అద్దం పగులగొట్టిన చందనంగా టీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తోందని అన్నారు. నేరెళ్ల అంశాన్ని దాటవేసేందుకు లేని సంఘటనను సృష్టించి కాంగ్రెస్ నాయకులపై బురద జల్లడం టీఆర్ఎస్ పార్టీకే చెందుతుందని అన్నారు. చిల్లర రాజకీయాలు చేయడం తప్ప మరొకటి లేదని చనిపోయిన కుటుంబాల నోళ్లు నొక్కేస్తున్నారని ఆరోపించారు.

ముస్తాబాద్ మండలం పోత్గల్ శివారులో ఇసుక లారీ ఢీకొని గన్నవానిపల్లెకు చెందిని గన్నె శంకరయ్య చికిత్స పొందుతూ మృతి చెందగా ఆయన కుటుంబీకులపై ఒత్తిడి తెచ్చి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడి లారీ అని అబద్దాలు చెప్పిస్తున్నారని అన్నారు. అసలు పార్టీకి సమద్‌కు ఎలాంటి సంబంధం లేదని సమద్ సోదరుడు టీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు కాగా మరో సోదరుడి కూతురు టీఆర్ఎస్ కౌన్సిలర్‌గా గెలుపొందారని అన్నారు. సమద్ కూడా టీఆర్ఎస్ పార్టీ నాయకుడేనని తెలిపారు. నేరెళ్ల సంఘటనలో ప్రభుత్వం చేస్తున్న తప్పులను కప్పి పుచ్చి ఇసుక మాఫియాను కాపాడేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఈ ప్రాంత నేతలు ప్రజల ప్రాణాలపై ప్రేమ ఉంటే వాళ్ల నాయకుడి నిలదీసి ఇసుక అక్రమ రవాణాను నిలిపివేయించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని సరైన సమయంలో టీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతారని కేకే మహేందర్‌రెడ్డి అన్నారు.

నేరెళ్ల బాధితులకు వైద్య పరీక్షలు



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మనోహర్

వేములవాడ : నేరెళ్ల ఘటనలో నిందితులైన ఆరుగురు పోలీసు బాధితులకు గురువారం వేములవాడలోని ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు బాధితులను పరామర్శించిన అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్ వారిని స్థానిక వేంకటేశ్వర్ నర్సింగ్ హోంకు తీసుకువచ్చారు. మొత్తం ఎనిమిది మంది బాధితులకు గాను పసుల ఈశ్వర్, గందం గోపాల్, పెంట బానయ్య, చెప్యాల బాలరాజు, కోల హరీశ్, బత్తుల హరీశ్‌లను బీజేపీ నేతలు ఆసుపత్రికి తీసుకురాగా, వీరికి డాక్టర్ కె.మనోహర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలో ఇన్ పేషెంట్‌గా చేర్చుకుని చికిత్స అందించారు. కాగా, ఓరుగంటి గణేశ్, చీకోటి శ్రీనివాస్ అనే మరో ఇద్దరు బాధితులు ఎక్కడ ఆశ్రయం పొందారన్నది తెలియలేదు.

ఆంధ్రజ్యోతి
సిరిసిల్ల
4
శుక్రవారం 4 ఆగస్టు 2017
సిరిసిల్ల , తంగళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, గంభీరావుపేట, ఇల్లంతకుంట

ఆదర్శ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

ఇల్లంతకుంట : మండలంలోని రహీంఖాన్‌పేట ఆదర్శ పాఠశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం రక్షాబంధన్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలన్నారు. దేశ ఔన్నత్యాన్ని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బౌద్ధిక్‌ప్రముఖ్‌లు తాటిపెల్లి మహేష్, కిషన్, ఏబీవీపీ నాయకులు గడ్డం మహేందర్, అక్కెం నాగరాజు, వంశీ, ప్రమోద్, నిఖిల్, పిట్టల బాబు, నాగరాజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

'శిశువులకు ముర్రుపాలు పట్టించాలి'


మాట్లాడుతున్న సీడీపీవో స్వప్న

సిరిసిల్ల టౌన్ : అప్పుడే పుట్టిన శిశువుకు తల్లి ముర్రుపాలు పట్టించాలని సీడీపీవో స్వప్న అన్నారు. గురువారం సిరిసిల్ల పొదుపు భవన్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాలు అవగాహన సదస్సును నిర్వహించారు. సీడీపీవో స్వప్న మాట్లాడుతూ ముర్రుపాలు వాటి శ్రేష్ఠతపై గర్భవతులకు ముందుకు అవగాహన కల్పించాలని అన్నారు. అవగాహన ఉన్న చిన్న చిన్న కారణాలతో తల్లి ముర్రుపాలను ఇప్పించలేకపోవడం వలన పిల్లలు తరచు అనారోగ్యాలకు గురవుతున్నారని, సాధ్యమైనంత వరకు ముర్రుపాలు తాగించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు గుగులోత్ శైలజ, కార్యదర్శి మడుపు ప్రమోద, జీఎల్‌టీ నాగుల సంతోష్, జిల్లా కో ఆర్డినేటర్ గుగ్గిళ్ల జగన్‌గౌడ్, రుక్మిణి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం ఎత్తివేయాలంటూ నిరసన


నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఇల్లంతకుంట: సీపీఎస్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్షుడు అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని వెంటనే తొలగించి పాత ఫింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 5న అన్ని మండల కేంద్రాలలో తహసీల్దార్‌లకు 10న కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేస్తామని అన్నారు. ఈకార్యక్రమం లో రాష్ట్ర సహఅధ్యక్షుడు రవీందర్, సంఘ బాధ్యులు జయకృష్ణ, వంశీకృష్ణ, పెద్దింటి అశోక్‌కుమార్, శ్రీనివాసగౌడ్, సదానందం, రాజమల్లు, కనుకయ్య, బ్రహ్మం, లక్ష్మన్, రాము, జయశ్రీలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

● మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు సుద్దాల దేవయ్య...

ముస్తాబాద్ : మండలంలోని గన్నెవానిపల్లెకు చెందిన గన్నె శంకరయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి , కాంగ్రెస్ నాయకుడు సుద్దాల దేవయ్య గురువారం పరామర్శించారు. గన్నెవానిపల్లెకు వెళ్లి శంకరయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈసందర్భంగా సుద్దాల దేవయ్య మాట్లాడుతూ బాధిత కుటుంబానికి రూ 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని నర్సింగరావు...

ముస్తాబాద్ : ఇసుక లారీలను గ్రామాల్లోకి రాకుండా అడ్డుకోవాలని టీడీపీ రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షుడు అన్నమనేని నర్సింగరావు పేర్కొన్నారు. మండలంలోని గన్నెవానిపల్లెలో ఇసుక లారీ మూలంగా మృత్యువాతకు గురైన శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కట్ట బాపురావు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కూర భిక్షపతిలు పాల్గొన్నారు.

● పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

ముస్తాబాద్ : ఇసుక మాఫియాను అరికట్టాలని తెలంగాణా పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మండలంలోని గన్నెవానిపల్లెలో ఇసుకలారీ ఢీకొనడంతో మరణించిన శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ అధికార పార్టీ బంధువులకు ఇసుకరీచ్‌లను కట్టబెడుతూ ప్రజల ప్రాణాలను ఫణంగా పెడుతూ మాఫియా ఇసుకను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణరావు, సహాయకార్యదర్శి కుమారస్వామి, మెదక్ జిల్లా అధ్యక్షుడు రాగుల భూమయ్య, ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గాడిచర్ల శ్రీనివాస్, లిబరేషన్ ఫ్రంట్ అధ్యక్షుడు మార్వడి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పాలకులు, ప్రతిపక్షాల మధ్య ఢీ అంటే ఢీ

● కాంగ్రెస్ వాళ్లదే ఇసుక లారీ: టీఆర్ఎస్ ● లారీ ఓనర్‌తో సంబంధం లేదు: కాంగ్రెస్



గంబీరావుపేటలో రాస్తారోకో చేస్తున్న టీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట : గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. నడిరోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఇసుక లారీ ఢీకొన్న సంఘటనలో మృతి చెందిన ముస్తాబాద్ మండలం గన్నెవానిపల్లెకు చెందిన శంకరయ్య కుటుంబాన్ని ఢిల్లీ స్థాయి కాంగ్రెస్ నాయకులు పరమార్శించాలన్నారు. బాదిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు 50 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన ఇసుక లారీ కాంగ్రెస్ నాయకులదేనని తేలిందని పేర్కొన్నారు. రైతు శంకరయ్య మృతికి కారణమైన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో మం డల టీఆర్ఎస్ అధ్యక్షుడు లింగన్నగారి దయాకర్‌రావు, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, మాజీ పార్టీ అధ్యక్షుడు కమ్మరీ రాజారాం, టీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు గంద్యాడపు రాజు, సర్పంచ్‌లు పాపగారి భూలక్ష్మి, చెవుల మల్లేశం, ఎల్లయ్య, నాగరాజు, ఎంపీటీసీలు కమలాకర్, లక్ష్మయ్య, కొమిరిశెట్టి లక్ష్మన్, కో ఆప్షన్ మహబూబ్‌అలీ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు లింగమ్‌యాదవ్, డైరెక్టర్లు హైమద్, నాగరాజు, నాయకులు నారాయణరావు, వెంకటస్వామి, శంకర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, రాజిరెడ్డి, ఎల్లం, శ్రీనివాస్‌గౌడ్, చిట్టంపల్లి రాజు, రాజేందర్, వెంకటి తదితరులు ఉన్నారు.

టీఆర్ఎస్ బందువులదే ఇసుక లారీ..

గంభీరావుపేట : ముస్తాబాద్ మండలం గన్నెవానిపల్లెకు చెందిన రైతు శంకరయ్య మృతికి కారణమైన ఇసుక లారీ టీఆర్ఎస్ పార్టీ నాయకుల బందువులదేనని, ఆ లారీ ఓనర్‌తో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటీ సంబంధం లేదని గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎగదండి స్వామి స్పష్టం చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులపై బురద చల్లే కార్యక్రమంలో బాగంగా ఇలాంటి అసత్యపు ఆరోపణలకు టీఆర్ఎస్ నాయకులు పాల్పడుతున్నారని ఆరోపించారు. మాజీ స్పీకర్ మీరా కుమారిని విమర్శించే స్థాయి టీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల రాజ్‌కుమార్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు వేశాల వెంకటి, నాయకులు బాబురావు, దోసల వెంకటరాజం, ఆర్ నాగయ్య, రఘువేందర్‌రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్, జంగం రాజులు, బచ్చు నాగరాజు, గంద్యాడపు శంకర్, గుడికాడి కుమార్‌యాదవ్, గంగాగౌడ్, నర్సింగరావు, బాల్‌కిషన్, చిన్న మల్లయ్య, విఠల్‌లు ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీలది ఓవర్‌యాక్షన్

ఎల్లారెడ్డి పేట : కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓవర్‌యాక్షన్, డ్రామాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందడానికి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని జడ్పీటీసీ తోట ఆగయ్య అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన సమద్ అనే నాయకుడి ఇసుకలారీ ఢీకొని ముస్తాబాద్ మండలం పోత్‌గల్‌లో శంకరయ్య అనే వ్యక్తి మృతిచెందాడని, ఇదే యజమానికి చెందిన లారీ గత ఏడాది క్రితం ఎల్లారెడ్డిపేటలో జరిగిన సంఘటనలో కూడా దుమాలకు చెందిన వ్యక్తి భాస్కర్ మృత్యువాత పడ్డాడని పేర్కొన్నారు. భాస్కర్ కుటుంబ సభ్యులతో కలిసి టీఆర్ఎస్ నాయకులు లారీ ఓనర్ సమద్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ ఎస్సై శ్రీనివాస్‌కు పిర్యాదు చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ నే వూరి మమత, మాజీ ఎంపీపీలు ఎలుసాని మోహన్, క్రిష్ణహరి, నాయకులు కుంబాల మల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి...

ముస్తాబాద్ : మండలంలోని గన్నెవానిపల్లెకు చెందిన గన్నె శంకరయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట గురువారం ధర్నాకు దిగారు. శంకరయ్య అనే రైతు ముస్తాబాద్ నుండి గన్నెవానిపల్లెకు వెళుతుండగా ఇసుక లారీ ఢీకొని మరణించాడని అతని కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తరుపున రూ 25 లక్షలు, కుటుంబంలో ఇకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. సీఐ శ్రీధర్, ఎస్సై ప్రవీణ్, లక్ష్మారెడ్డి, పోలీసులు కాంగ్రెస్ ధర్నాను విరమింపజేశారు. ఈ ధర్నాలు డీసీసీ కార్యదర్శి ఒరగంటి తిరుపతి, మండల అధ్యక్షుడు బుర్ర రాములు, మండల అధికార ప్రతినిధి బైతీ నవీన్, పట్టణ అధ్యక్షుడు బండారి రమేశ్, ఆగుళ్ల రాజేశం, మిరియాల్‌కార్ శ్రీనివాస్, దీటి నర్సింలు, అరుట్ల మహేశ్‌రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, యెల్ల బాల్‌రెడ్డి, ముస్తాబాద్ లక్ష్మీపతి, రాజారం, గణేశ్, ఉపేంద్ర, వెంకటస్వామి, రాజనర్సయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ పార్టీ ధర్నా...

ముస్తాబాద్ : ఇసుక లారీ ఢీకొన్న ఘటనలో మరణించిన గన్నె శంకరయ్య కుటుంబానికి రూ 25 లక్షలను లారీ యజమాని చెల్లించాలని ముస్తాబాద్ మండల టీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని రాజీవ్ కూడలి వద్ద ప్లకార్డులతో ధర్నాకు దిగారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యుడు జనగామ శరత్‌రావు, జడ్పీ కోఅప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా,బత్తుల అంజయ్య, ఏనుగు విజయరామారావు, చక్రధర్‌రెడ్డి, తన్నీరు బాపురావు, డాక్టర్ చంద్రశేఖరావు, కొమ్ము బాలయ్య, సర్పంచ్‌లు, పండరి, కృష్ణ, గాడిచర్ల దేవయ్య, నల్ల నర్సయ్య, రాజమౌళి, నాయకులు అంజిరెడ్డి, దబ్బెడ రాజు, బొందుగుల దేవిరెడ్డి, కోల రాములు, దొరగొల్ల బాలయ్య, సంతోష్‌రావు, రమేశ్ రెడ్డి, ఎద్దండి నర్సింహరెడ్డి, అల్లం లచ్చన్న, యాది మల్లేశ్, జాల భిక్షపతి, తాళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు. పోలీసులు ధర్నాను విరమింపజేశారు.

కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు దొందు...దొందే...

ముస్తాబాద్ : ఇసుకలారీల రవాణాతో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముస్తాబాద్‌లో వెంకటేశ్వర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. శంకరయ్య లారీ ఢీకొని చనిపోతే శవరాజకీయాలు చేయొద్దని అతని కొడుకు వేడుకుంటున్న కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు రాజకీయాలు చేస్తూ రోడ్డుపై ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిట్నేని శ్రీనివాస్‌రావు, బీజేవైఎం జిల్లా నాయకులు మల్లారపు సంతోష్‌రెడ్డి, బాద నరేశ్, అబ్రమేని దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేద రెడ్డిల సంక్షేమానికి కృషి

● జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు చక్రధర్‌రెడ్డి

గంభీరావుపేట : రెడ్డి సామాజిక వర్గంలోని పేదల సంక్షేమానికి కృషి చేస్తానని జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె చక్రధర్‌రెడ్డి పేర్కోన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సంఘం భవనంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు రాజనర్సింహరెడ్డి ఆధ్వర్యంలో గురువారం చక్రధర్‌రెడ్డికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని రెడ్డి సంఘం సభ్యులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళుతామన్నారు. ఈ సమావేశంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు రాజనర్సింహరెడ్డి, ఎంపీటీసీ కమలాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి రాజిరెడ్డి, సంఘ నాయకులు రవీందర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ప్రవీన్ రెడ్డి, అంజిరెడ్డి, నరెందర్‌రెడ్డి, విజయేదర్‌రెడ్డి, కిష్టారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'డిటెన్షన్ విధానం విరమించుకోవాలి'


సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న దయానంద్

ఇల్లంతకుంట : కేంద్ర ప్రభుత్వం పాఠశాలల్లో డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే అలోచనను విరమించుకోవాలని ఎస్‌టీయు జిల్లా అధ్యక్షుడు కందుకూరి దయానంద్ కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గురువారం ఎస్‌టీయూ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. దయానంద్ మా ట్లాడుతూ డిటెన్షన్ విధానం వల్ల డ్రాపౌట్లు పెరిగే అవకాశం ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టదాయకంగా మారిన సీపీఎస్ విధానాన్ని ఎత్తివేయాలన్నారు.జోనల్ వ్యవస్థను రద్దుచేసిన నేపథ్యంలో అర్హులైన ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు ఇవ్వడంతో పాటు ఎంఈఓ, హెచ్ఎం పోస్టులను జిల్లా కేడర్‌గా పరిగణించాలన్నారు. ఈకార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు రామంచ రవీందర్, ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, ప్రతినిధులు లచ్చిరెడ్డి, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, రమేష్, దేవరాజ్, నరేందర్, అశోక్, మల్లేశంలు పాల్గొన్నారు.



హెచ్చరిక బోర్డు ఎదుట నిలిపిన వాహనాలు

ట్రాఫిక్ హెచ్చరికలు బేఖాతరు..

వేములవాడ : ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు తీసుకుంటున్న చర్యలు వేములవాడలో పెద్దగా ఫలితాలను ఇవ్వడం లేదు. ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపితే జరిమానా విధిస్తామని హెచ్చరిస్తూ ఏర్పాటు చేసిన బోర్డు ముందే పలువురు తమ వాహనాలను నిలుపుతున్నారు. రాజన్న ఆలయ పడమర ద్వారం వద్ద ఈ విధంగా కనిపించిన దృశ్యమిది.

పొన్నం ప్రభాకర్ దీక్షను విజయవంతం చేయండి

● పలు మండలాల్లో పోస్టర్లు ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఈ నెల 5న కరీంనగర్‌లోని ఇందిరాచౌక్ వద్ద తలపెట్టనున్న ఆమరణ నిరాహార దీక్షను విజయవంతం చేయాలని పలు మండలాల్లోని కాంగ్రెస్ నాయకులు గురువారం పోస్టర్లను విడుదల చేశారు.

వేములవాడ : కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షను విజయవంతం చేయాలని వేములవాడ కాంగ్రె స్ నాయకులు కోరారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ ఇన్‌ఛార్జి గుడిసె సదానందం ఆధ్వర్యంలో రాజన్న ఆలయం ఎదుట గురువారం ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, ఎలిజబెత్, అనిల్‌కుమార్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

కోనరావుపేట : దీక్షను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చేపూరి గంగాధర్ కోరారు. కోనరావుపేటలో గురువారం ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్‌లో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తానని 2014లో ఇచ్చిన హామీని మర్చిపోయారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నందుగౌడ్, శ్రీనివాస్, అశోక్, సదానందం పాల్గొన్నారు.

చందుర్తి : ఆమరణ నిరాహార దీక్షకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ నేత చిలుక అంజిబాబు కోరారు. చందుర్తి మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో రవీందర్‌రెడ్డి, అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.



వేములవాడలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా తీజ్ ఉత్సవాలు..

చందుర్తి : మండలంలోని సనుగుల గ్రామ శివారులోని దేవుని తండాలో గురువారం తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ డప్పుల అశోక్, సర్పంచ్ చత్రులాల్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లిక్, నాయకులు నాగయ్య, రాజం పాల్గొన్నారు.



ఊరేగింపు నిర్వహిస్తున్న యువతులు

రూబెల్లా టీకాపై అవగాహన

చందుర్తి : మండలంలోని మర్రిగడ్డ ప్రాథమిక పాఠశాలలో రూబెల్లా టీకాపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఎస్ఎంసీ కమిటీ ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకిషన్, ఏఎన్ఎమ్ ఇందిరా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలి'

చందుర్తి : భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలని విద్యార్థి పరివార్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల మోహన్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక పాఠశాల, కట్టలింగంపేటలోని ప్రాథమిక పాఠశాలల్లో గురువారం రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, గడప రఘుపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **ఘనంగా రక్షాబంధన్ వేడుకలు**

వేములవాడ : రక్షాబంధన్ వేడుకలను వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం నిర్వహించారు. విహెచ్‌పి, భజరంగ్‌దళ్ కార్యకర్తలు రాఖీలు పంపిణీ చేశారు.

'విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి'

రుద్రంగి : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని రుద్రంగి ఎస్ఐ రమేశ్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎస్‌జీఎఫ్ క్రీడలను గురువారం ఎస్ఐ ప్రారంభించారు. మండలంలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాండురంగం, విద్యాకమిటీ చైర్మన్ గోగికారి హిరోజి, పీఈటీ లింగంపల్లి రవి పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

'గ్రామాల్లో మెరుగైన విద్య కోసం ప్రభుత్వం కృషి'

బోయినపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని బోయినపల్లి ఎంపీపీ సత్తినేని మాధవ్, జడ్పీటీసీ సభ్యుడు కొనుకటి లచ్చిరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో విద్యాహక్కు చట్టంపై మండలంలోని సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, ఎస్ఎంసీ చైర్మన్‌లకు, ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది.

కొడుముంజలో విద్యుత్ సరఫరా నిలిపివేత

వేములవాడ టౌన్ : మిడ్‌మానేరులో ముంపునకు గురవుతున్న కొడుముంజ గ్రామంలో సెస్ అధికారులు గురువారం విద్యుత్ కలెక్షన్‌ను నిలిపివేశారు. తమకు పూర్తి స్థాయి నష్టపరిహారం అందించే వరకు విద్యుత్‌ను నిలిపివేయొద్దని గ్రామస్థులు సెస్ అధికారులను అడ్డుకున్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి మాట్లాడుతామని కోరడంతో ఒక్క రోజు సమయం ఇచ్చినట్లు తెలిపారు.

రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడి ఎన్నిక చెల్లదు

కోనరావుపేట : జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడిని ఎవరికి తెలియకుండా ఎలా ఎన్నుకుంటారని కోనరావుపేట రెడ్డి సంఘం అధ్యక్షుడు జగిడి బాపురెడ్డి, కస్తూరి భగవంతరెడ్డి ఆరోపించారు. కోనరావుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు.

పోలీస్ యాక్ట్‌ను ఉపసంహరించుకోవాలి

వేములవాడ : 30 పోలీస్ యాక్ట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు పోతు అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి వచ్చి పోరాటం చేయాల్సిన తరుణంలో 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తూ బెదిరింపులకు గురిచేయడం సరైంది కాదన్నారు.

'పర్యావరణ సమతుల్యానికి పాటుపడాలి'



నూకలమర్రిలో మొక్కలు అందజేస్తున్న శ్రీనివాస్

వేములవాడ టౌన్ : పర్యావరణ సమతుల్యానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని వేములవాడ సెస్ రూరల్ డైరెక్టర్ జడల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మామిడి మొక్కలను సర్పంచ్ పిట్టల వెంకటేశ్‌కుమార్‌తో కలిసి గ్రామస్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత వంద సంవత్సరాలుగా ప్రజలు మొక్కలు నాటకపోవడంతో పర్యావరణంలో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయన్నారు. వర్షాలు కురవకా భూతాపం పెరిగి మానవుడి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక మహత్తర పథకానికి కంకణం కట్టుకుని హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించరని అన్నారు. విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పార్టీలకు అతీతంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయం అన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెండ్యాల తిపుపతి తదితరులు ఉన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడలు

వేములవాడ టౌన్ : అర్బన్ మండల ఎస్‌జీఎఫ్ క్రీడలు ముగిశాయి. శాత్రాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడాల్లో గురువారం బాలురకు పోటీలను నిర్వహించారు. గెలుపొందినవారికి ఎంఈవో సురేష్, ప్రధానోపాధ్యాయుడు మధుకర్‌లు, పీడీ హామీద్ అభినందనలను తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సెలెక్షన్ చేసిన వారిలో వ్యాయమ ఉపాధ్యాయులు ప్రవీణ, ప్రేమలత, జగన్‌లు ఉన్నారు.

అతిపెద్ద విద్యార్థి సంఘంగా టీఆర్ఎస్‌వీ

వేములవాడ : టీఆర్ఎస్‌వీ విభాగాన్ని అతిపెద్ద విద్యార్థి సంఘంగా తీర్చిదిద్దుతామని టీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ వి.సందీప్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వివేకానంద కళాశాలలో గురువారం టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సందీప్‌రెడ్డి పలు సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంద రాజేందర్, కాసర్ల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

వేములవాడ : నేరెళ్ల ఘటనపై హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్, పౌరహక్కుల సంఘం నాయకుడు గడ్డం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ నారాయణరావు, కుమారస్వామి, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్‌తో కలిసి గురువారం సాయంత్రం ఆయన నేరెళ్ల బాధితులను వేములవాడలోని ఆసుపత్రిలో పరామర్శించారు. అనాగరికంగా వ్యవహరించిన పోలీసులను సస్పెండ్ చేయాలని, బాధితులను ఆదుకోవాలని కోరారు.

● **పోలీసులపై చర్య తీసుకోవాలి**

రజకులను చిత్రహింసలకు గురిచేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పూసాల సంపత్‌కుమార్ డిమాండ్ చేశారు. నేరెళ్ల ఘటనలో పోలీసుల చేతిలో దెబ్బలు తిన్న చెప్యాల బాలరాజును గురువారం ఆయన వేములవాడలో పరామర్శించారు. సంపత్ మాట్లాడుతూ నియంత పాలనను రజకులు ప్రశ్నించాలని, పాలకుల బట్టలు ఉతకవద్దని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనపర్తి శంకర్, ఉపాధ్యక్షుడు లింగంపల్లి దేవయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలని పోస్టుకార్డు ఉద్యమం

చందుర్తి : సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ టీపీటీఎస్ నాయకులు గురువారం పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టారు. టీపీటీఎస్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, పండిట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రధాన ఎజెండాతో ఈ ఉద్యమం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పండింట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, ఆగస్టు మాసంలో ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్, శంకర్, కదిరె బాలగౌడ్, కిషన్, శ్రీనివాస్, రమేశ్, యాదగిరి పాల్గొన్నారు.



పోస్టుకార్డు ఉద్యమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ముర్రుపాలు బిడ్డకు శ్రేయస్కరం..

కోనరావుపేట : పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టిస్తే ఆరోగ్యంగా ఉంటారని హెల్త్‌సూపర్‌వైజర్ సీతామహాలక్ష్మి అన్నారు. మండలంలోని కొలనూరు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గురువారం పాల్గొని ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టిస్తే బిడ్డ ఎదుగుదల బాగుంటుందన్నారు. అంతేకాకుండా తల్లిపాల వల్ల రోగ నిరోధక శక్తి పెంపొందుతుందన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలన్నారు. ఆ తరువాత అనుబంధ పోషకాహారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్దుల్ రశీద్, ఏఎన్ఎమ్ ప్రమీల, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, మల్లీశ్వరి, సునిత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
6
సిరిసిల్ల/వేములవాడ
శుక్రవారం 4 ఆగస్టు 2017
సిరిసిల్ల , తంగళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, గంభీరావుపేట, ఇల్లంతకుంట

'టీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి'

ఇల్లంతకుంట : టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండలశాఖ అధ్యక్షుడు గొడుగు తిరుపతి, మీడియా ఇన్‌చార్జి మీసరగండ్ల అనిల్‌కుమార్‌లు ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. కరీంనగర్‌లోని పద్మనాయక కల్యాణ మండపంలో శుక్రవారం మానకొండూర్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం జరుగుతుందని తెలిపారు. పార్టీకి సంబంధించిన పలు అంశాలు చర్చించే అవకాశం ఉందని తెలిపారు. అందరి భాగస్వామ్యం కావాలని, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఇసుక మాఫియా

- సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

సిరిసిల్ల టౌన్ : ఇసుక లారీలు ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఓట్లు వేసి గెలుపించుకున్న పాలకులు మాత్రం ఇసుక మాఫియాను కాపాడుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. గురువారం సిరిసిల్ల సుభాష్‌నగర్ కార్మిక భవనంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత ఏడు నెలల కాలంలో ఇసుక లారీలు ఢీకొని చాలా మంది ప్రజలు మృత్యువాతకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నేరెళ్ల బాధితులను రౌడీలుగా, గూండాలుగా వక్రీకరించి కేసులు పెట్టి జైలుకు పంపడాన్ని ఖండించారు. జిల్లాలోని మానేరు ఇసుకను తరలించడం మూలంగా భూగర్భ జలాలు అడుగంటి రైతాంగం తీవ్రంగా నష్టపోతున్న ఇసుక మాఫీయా మాత్రం దాదాపు సంవత్సరానికి 38వేల కోట్లు కొల్లగొట్టి దోపిడి చేస్తున్నాయని ఆరోపించారు. డబుల్‌బెడ్‌రూంల పేరుతో హైదరాబాద్‌కు తరలిస్తూ ఒక్కొక్క ఇసుక లారీకి రూ. 80వేలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఇసుక క్వారీలు ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 125 ప్రమాదపు సంఘటనలో చాలా మంది కాళ్లు, చేతులు విరిగి ఆసుపత్రుల పాలయ్యారని మరికొందరూ ప్రాణాలు కోల్పోయినప్పటికీ క్వారీలను మాత్రం మూసివేయడం లేదని ఆరోపించారు. దొంగదారిన లారీలు నడుపుతూ పోత్గల్ గ్రామంలో ఓవర్‌లోడ్‌తో వస్తున్న లారీ ఢీకొట్టడంతో శంకరయ్య అనే రైతు అక్కడికక్కడే మృతి చెందగా అతని కొడుకు సతీష్ చావుబతుకుల్లో ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రూ. 20 లక్ష నష్టపరిహారాన్ని ఇవ్వాలని లారీ యజమానిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బూర శ్రీనివాస్, మంత్రి చంద్రన్న, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు జంగపల్లి లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ యాత్రకు తరలిరావాలి

ఇల్లంతకుంట : నేరేళ్ల బాధిత కుటుంబాలను పరామర్శించడానికి జరిగే యాత్రను విజయవంతం చేయాలని టీడీపీ జిల్లా అధికార ప్రతనిధి అన్నాడి నరేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి తదితరులు నేరెళ్ల గ్రామానికి వస్తున్నందున అన్ని గ్రామాల నాయకులు హాజరుకావాలని కోరారు.

'బాలిక రక్ష బంధన్' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : బేటి బచావో.. బేటి పడావోలో భాగంగా రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని నిర్వహించే బాలిక రక్షబంధాన్ వేడుకల పోస్టర్‌ను గురువారం జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ ఆవిష్కరించారు. పొదుపు భవన్‌లో జరిగిన స్త్రీశిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 7న బాలికలతో సేవ్ దా గర్ల్ రాఖీలను ప్రజాప్రతినిదులు, అధికారులకు కట్టించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌బాషా, సంక్షేమ శాఖ ఆర్గనైజర్ గుగులోత్ రేణా, అదనపు డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ ఇంఛార్జి అధికారి ఎల్లయ్య, సీడీపీవో స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మహతి కళాశాలకు 10 జీపీఏలు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : శాతవాహన విశ్వవిద్యాలయం విడుదల చేసిన డిగ్రీ రెండవ సెమిస్టర్ ఫలితాల్లో సిరిసిల్లలోని మహతి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారు. బీఎస్‌సీలో మ్యాన కావ్య 10 జీపీఏ సాధించి యూనివర్సిటీలో ప్రథమ స్థానంలో నిలించారు. అన్నల్‌దాస్ వసుధర్ 9.6 జీపీఎ, రేఖ 9.6 జీపీఏ, సాందారికారి స్వప్న 9.6. జీపీఏ, బండి లత 9.4 జీపీఏ, అనిత, సంధ్య, శివాని, లహరిలు 9.3 జీపీఏలు సాధించగా ప్రవళిక, మౌనిక, భవ్యలు 9.1 జీపీఏ, సంధ్యారాణి 9.0 జీపీఏలు సాధించారు. వీరిని గురువారం కళాశాల నిర్వాహకులు డాక్టర్ రాజు, గోగూరి నాగేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గెంట్యాల భూమేష్, అధ్యాపకులు శ్రీకాంత్, రాజు, రమేష్, మనోజ్, హరీష్, పుష్పలత, మాధూరి, లావణ్యలు అభినందించారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

● డీపీవో వేముల శేఖర్



తాగునీటి బావిని పరిశీలిస్తున్న డీపీవో

తంగళ్లపల్లి: తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీరాజ్ శాఖాధికారి వేముల శేఖర్ అన్నారు. గురువారం తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో తాగునీటిని అందించే బావిని పరిశీలించారు. అందులో నీటి మట్టం తగ్గిపోతుండడంతో ప్రత్యామ్నాయంగా కొద్ది దూరంలో ఉన్న మరో బావి నుంచి నీటిని తోడి తేవాలని సర్పంచ్ జంగిటి ఆంజయ్య కోరారు. రెండు బావులను అధికారులు పరిశీలించి నీటి సరఫరా తదితర అంశాలను ఆరా తీశారు. ప్రస్తుతం తాగునీటికి ఇబ్బందులు లేకున్నప్పటికి భవిష్యత్తులో తలెత్తకుండా ముందు చర్యలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాల్లో చిన్న సమస్యలున్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోమదన్‌మోహన్, ఈఓపీఆర్డీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

'జేసీపై చర్యలు తీసుకోవాలి'

ఎల్లారెడ్డిపేట : మహబూబ్‌నగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ వీఆర్‌వోలపై చేయిచేసుకోవడం సరైంది కాదని ఎల్లారెడ్డిపేట మండల వీఆర్‌వోల సంఘం అధ్యక్షుడు రామక్రిష్ణ అన్నారు. గురువారం వీఆర్‌వోలు తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. విధి నిర్వహణలో ఉన్న వీఆర్‌ఓపై జేసీ చేయి చేసుకోవడం సరైంది కాదని ఖండించారు. ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేస్తున్న వీఆర్‌ఓలను చులకనగా చూడడం సరైంది కాదని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం జేసీపై చర్యలు తీసుకోవాలని కోరారు.



వినతి పత్రం ఇస్తున్న వీఆర్‌వోలు

నేరెళ్ల బాధితులను పరామర్శించనున్న టీడీపీ రాష్ట్ర నాయకులు

సిరిసిల్ల టౌన్ : తంగళ్లపల్లి మండలం నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి శుక్రవారం టీటీడీపీ రాష్ట్ర నాయకులు వస్తున్నట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని నర్సింహారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ నుండి టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రమణ, జాతీయ నాయకులు ఇనుగాల పెద్దిరెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, రాగుల చంద్రశేఖర్‌రెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఉంటేరు ప్రతాపరెడ్డిలు బస్సు యాత్రగా బయల్దేరుతారని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు రాజన్న సిరిసిల్లలోని జిల్లెల్లకు చేరుకొని లారీ ప్రమాదంలో మరణించిన భూమయ్య, పోలీసుల చిత్రహింసలకు గురైన వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని తెలిపారు. అనంతరం వేములవాడకు చేరుకొని నేరెళ్ల లారీల దహన బాధితులను కలిసి వారి కుటుంబాలకు భరోసా కల్పించి సాయంత్రం 4 గంటలకు తిరిగి హైదరాబాద్‌కు ప్రయాణం అవుతారని పేర్కొన్నారు. టీటీడీపీ పరామర్శ బస్సు యాత్రకు టీడీపీ, తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నల్లగుడ్డలు కట్టుకొని టీఎన్ఎస్ఎఫ్ నిరసన



నల్లగుడ్డలు కట్టుకొని నిరసన తెలుపుతున్న నాయకులు

సిరిసిల్ల టౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తోందని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మోతె రాజు అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ చౌరస్తా వద్ద టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాయకులు, విద్యార్థులు నోటికి నల్ల గుడ్డలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రజాసమస్యలను బయట పెట్టడానికి వచ్చిన టీటీడీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి అక్రమ అరెస్టును ఖండించాడు. డ్రగ్ మాఫియాకు వ్యతిరేకంగా చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం, హర్టికల్చర్ విద్యార్థుల పోరాటాలకు అండగా వెళ్లి ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతున్న రేవంత్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని, తీరు మార్చుకోకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శశికుమార్, చందు, పర్శరాములు, చింటు, నందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటనలతోనే కాలం వెళ్లబుచ్చుతున్న ప్రభుత్వం

● పొన్నం ఆమరణ దీక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట : ప్రకటనలతోనే టీఆర్ఎస్ ప్రభుత్వం కాలం వెల్లబుచ్చుతుందని కాంగ్రెస్ కిసాన్ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాశం రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ చేపట్టే ఆమరణ నిరాహారదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కరీంనగర్‌కు ప్రభుత్వ మెడికల్ కళాశాల ఇస్తానని వాగ్దానం చేసి ఇప్పుడు సిద్దిపేటకు కేటాయించడం జరిగిందన్నారు. దీనిని నిరసిస్తూ ఈ నెల 5 నుండి కరీంనగర్‌లో మాజీ ఎంపీ చేపట్టే దీక్షకు అన్ని గ్రామాల నాయకులు హజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం రోజుకో ప్రకటన చేస్తూ ప్రజలను ఊహల్లో విహరింపజేస్తుందన్నారు.టీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధం అవుతున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పసుల వెంకటి, ఎస్సీసెల్ మండలశాఖ అధ్యక్షుడు బడుగు లింగం, యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు నక్క మహేష్‌యాదవ్, నాయకులు జమాల్, రజనీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేటలో ఆమరణ దీక్ష వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట : కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మెడికల్ కళాశాల మంజూరి కోసం చేపడుతున్న ఆమరణ నిరాహార దీక్ష వాల్‌పోస్టర్‌లను ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతు 2014 ఆగస్టులో కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి ఇప్పటికీ కేసీఆర్ అమలు చేయడం లేదని మెడికల్ కళాశాల సాధన కోసం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఈ నెల 5న కరీంనగర్‌లోని ఇందిరాచౌక్ వద్ద ఆమరణ దీక్ష చేస్తున్నందున కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. హార్టికల్చర్ యూనివర్సిటీ గజ్వేల్‌కు, లెదర్ పార్క్ ఘణ్‌పూర్‌కు, టెక్స్‌టైల్ జోన్ వరంగల్‌కు తరలి వెళ్లాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారి బాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కరికె శ్రీనివాస్, గౌస్, దండు శ్రీనివాస్, తీగల సత్యనారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

వీర్నపల్లి : కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఈ నెలలో నిర్వహించ తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్ష వాల్ పోస్టర్‌లను వీర్నపల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన, అటుపిమ్మట కరీంనగర్‌కు ఇచ్చిన హామీల్లో ఒకటైన వైద్య కళాశాలను కరీంనగర్‌కు మంజూరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పొన్నం అమరణ దీక్షకు పూనుకున్నారన్నారు. ఈ దీక్షకు ప్రతి ఒక్కరూ హాజరై తమ సంఘీభావం తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూత శ్రీనివాస్, లెంకల రాజు, శివరామక్రిష్ణ, నర్సింగం, మదన్‌నాయక్, లింబాద్రి, సంతోష్, లింబ్యానాయక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

విహార యాత్రలో విషాదం..

● విద్యుదాఘాతంతో మహా రాష్ట్రవాసి మృతి
● మరొకరి పరిస్థితి విషమం

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని మంచిర్యాల చౌరస్తాలో ఉన్న ఏ 1 లాడ్జిలో గురువారం ఉదయం జరిగిన విద్యుదాఘాతం ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన మనీష్‌డాగే(35) అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరు విజయ్‌విఠల్ చంద్రకర్ తీవ్రగాయాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మహారాష్ట్రకు చెందిన 9 మంది బుధవారం బొలెరో వాహనంలో నాగపూర్ నుంచి విశాఖపట్నంకు విహార యాత్రకు బయలుదేరారు. రాత్రి 9 గంటలకు కరీంనగర్‌కు చేరుకున్న బృందం మంచిర్యాల చౌరస్తాలోని ఏ1 లాడ్జిలో దిగారు. లాడ్జిలోని రెడవ అంతస్థులోని గదుల్లో రాత్రి బస చేసిన 9 మంది గురువారం ఉదయం విశాఖపట్నంకు బయలుదేరటానికి సిద్ధం అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. మొదట విజయ్‌విఠల్ చంద్రకర్ స్నానం చేసిన అనంతరం లాడ్జి పోర్టికోలోకి వచ్చి టవల్‌ను దులుపుతుండగా లాడ్జికి రెండు అడుగుల దూరం నుంచి వెళుతున్న హైటెన్షన్ విద్యుత్ వైర్లు తాకటంతో ఒక్కసారిగా విద్యుదాఘాదానికి గురయ్యాడు. దీంతో అతని అరుపులు విని మనీష్‌డాగే అక్కడికి చేరుకుని విజయ్‌విఠల్ చంద్రకర్‌ను లాగేందుకు ప్రయత్నించగా ఇద్దరికి విద్యుత్‌షాక్ తగిలి కిందపడ్డారు. దీంతో మనీష్‌డాగే అక్కడికక్కడే మృతి చెందాడు. విజయ్‌విఠల్‌చంద్రకర్‌ను కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నా ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోనందును ప్రమాదానికి లాడ్జి నిర్వాహకుడు జైనల్ అబుదిన్ నిర్లక్ష్యమే కారణమని కరీంనగర్ మూడవ ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



మనీష్‌డాగే మృతదేహం

కాంక్రీట్ మిషన్ కింద పడి ఆపరేటర్ మృతి

పాలకుర్తి: మండలంలోని కుక్కలగూడూర్ వద్ద ప్రాజెక్టు పనుల్లో పని చేస్తున్న అసిస్టెంట్ ఆపరేటర్ కాంక్రీట్ మిక్సర్ మిషన్ కిందపడి గురువారం మృతి చెందాడు. మహబుబ్‌నగర్ జిల్లా అచ్చంపేటకు చెందినమహేష్ (24) బతుకుదెరువు కోసం ప్రాజెక్టు పనుల్లో కాంక్రీట్ మిక్సర్ మిషన్ అసిస్టెంట్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో పనులు పూర్తైన తరువాత విషన్‌ను కడిగి తీస్తుండగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మహేష్ అక్కడకక్కడే మృతి చెందాడు.

తల్లి హత్య కేసులో తనయుడి అరెస్టు



నిందితుడి అరెస్టు చూపిస్తున్న సీఐ శ్రీనివాస్‌రావు

కరీంనగర్ క్రైం : ఆస్తి గొడవల్లో కన్నతల్లిని హత్య చేసిన కేసులో నిందితుడు అయిన మృతురాలి కొడుకు మొగిలి ఎల్లయ్య(33)ను కరీంనగర్ రెండవ ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం కోతిరాంపూర్‌లోని మొగిలి పోచమ్మ(60)ను ఆమె చిన్న కొడుకు మొగిలి ఎల్లయ్య కత్తితో మెడ నరికి అత్యంత దారుణంగా హత్య చేసిన విషయం విదితమే. పోచమ్మ నివాసం ఉంటున్న గది, ఇంటి స్థలంతో పాటు తాగుడుకు డబ్బుల కోసం తల్లితో గొడవపడి ఆగ్రహంతో అక్కడే ఉన్న కత్తితో హత్య చేశాడని కరీంనగర్ ఒకటవ ఠాణా సీఐ తుల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసులో నిందితుడి అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలిచామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

నల్లబెల్లం పట్టివేత

ఓదెల: మండలంలోని కొలనూర్ శివారులో గురువారం ఇద్దరు మహిళల నుంచి 40 కిలోల నల్లబెల్లం, 3 కిలోల పటికను పట్టుకున్నట్లు ఎస్‌ఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ విలేకరులతో మాట్లాడుతూ సుల్తానాబాద్‌కుచెందిన జట్టిపాటి వసంత, కాల్వశ్రీరాంపూర్ మండలం పందిల్లకుచెందిన సంపంగి బుచ్చమ్మ నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటిక సామగ్రితో కొలనూర్ శివారులో పట్టుపడ్డారు. వీరిద్దరిని సుల్తానాబాద్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించామని ఎస్‌ఐ తెలిపారు.

తక్కువ వడ్డీతో రుణాలు అంటూ మోసం

● ఆరుగురు సభ్యులు గల ముఠా అరెస్టు ● రూ. 1.05 లక్షల నగదు స్వాధీనం
● 4 ఏటీఎం కార్డులు, 15 సిమ్‌కార్డులు, 5 సెల్‌ఫోన్ల పట్టివేత

మల్లాపూర్: మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో తక్కువ వడ్డీకి రుణాలను ఇస్తామంటూ ప్రచారం నిర్వహించి మోసానికి పాల్పడిన ఆరుగురు సభ్యులు గల అంతర్‌జిల్లా ముఠాను మల్లాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్‌పల్లి సీఐ సురేందర్, ఎస్‌ఐ సతీశ్ వివరాలను వెల్లడించారు. పట్టుబడ్డ నిందితుల వద్ద రూ. 1,05, 500 నగదు, నాలుగు ఏటీఎం కార్డులు, 15 సిమ్‌కార్డులు, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రెడ్డెపల్లి గ్రామానికి చెందిన గంధాల రాజశేఖర్, కుడెంత శ్రీధర్‌లతో పాటు మరో నలుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కొంతకాలంగా నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి నమ్మిస్తూ తక్కువ వడ్డీకి రుణాలను ఇస్తామంటూ ముందస్తుగా ఆన్‌లైన్ చార్జీలు, ఆర్‌బీఐ ట్యాక్స్, వెరిఫికేషన్ చార్జిస్ చెల్లించాలంటూ నమ్మబలికారు. వీరి మాయ మాటలు నమ్మిన సాతారం గ్రామానికి చెందిన గున్నాల రంజీత్‌కుమార్ పలు దఫాల్లో రూ. 1.34 లక్షలు చెల్లించాడు. తరచుగా డబ్బులు అడుగుతుండడంతో అనుమానం వచ్చిన రంజీత్‌కుమార్ పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేయడంతో ఇదంతా మోసం అని తేలింది. రంజిత్ వద్ద మరికొంత డబ్బులు తీసుకోవడానికి స్థానిక మండల కేంద్రంలోని నంది బొమ్మ వద్దకు వచ్చిన ఆరుగురు నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఇందులో రూ. 1.05 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో మరో ఇరువురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పారిపోయిన నిందితులు దొరికితే మరిన్ని వివ రాలు తెలిసే అవకాశం ఉందన్నారు. కేసు పరిశోధనలో చురుకుగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని సీఐ, ఎస్‌ఐలు అభినందించారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకుంటామని తెలిపారు.



నిందితుల అరెస్టును చూపుతున్న పోలీసులు

పెద్దపల్లిలో బెల్లం పట్టివేత

● దుకాణాలు మూయించి కలెక్టర్ వద్దకు వెళ్లిన వ్యాపారులు
● అధికారుల తీరుపై విమర్శలు



బెల్లం లోడ్‌తో పట్టుబడ్డ లారీ

పెద్దపల్లిటౌన్: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం గురువారం ఉదయం పట్టణంలోని శంకర్‌గంజ్‌లో రెండు లారీల నుంచి బెల్లం దించుతుండగా టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. నాందేడ్ నుంచి వచ్చిన లారీలో 800 కాటన్లు, పుణే నుంచి వచ్చిన లారీలో 370 కాటన్లు ఉన్నాయి. ఒక్కొక్క కాటన్‌లో సుమారు 18 నుంచి 20 కేజీలతో మొత్తం సుమారుగా 230 క్వింటాళ్ల బెల్లం ఉంటుంది. అయితే 370 కాటన్లు తెచ్చిన లారీకి మాత్రం బిల్స్ ఉన్నాయి. ఏ దుకాణంలో ఎంత దించాలన్నా వివరాలుండగా, 800 కాటన్లు తెచ్చిన లారీకి ఏలాంటి బిల్లులు లేవు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు ఆ లారీని సీజ్ చేసేందుకు సిద్ధమయ్యారు. డ్రైవర్లను విచారించారు. ఈ తతంగం అంతా జరుగుతండగా ముగ్గురు ప్రముఖులు అక్కడకు చేరుకుని లారీలను విడిచి పెట్టాలని ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఎక్సైజ్ అధికారులకు, వ్యాపారులకు కాస్త వాగ్వాదం జరగడంతో పోలీసులకు అక్కడకు చేరుకున్నారు. దీంతో వ్యాపారులు అక్కడి నుంచి వెళ్లి తెరిచి ఉన్న కిరాణ దుకాణాలను మూయించారు. అనంతరం అందరూ కలిసి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి శ్రావణ మాసం, సమ్మక్క సారక్క జాతరలు ఉన్న నేపథ్యంలో తెల్ల బెల్లం విక్రయిస్తుంటామని ఈ నేపథ్యంలో బెల్లం గురువారం దిగుమతి చేసుకున్నట్లు వివరించారు. కలెక్టర్ కార్యాలయం, తదితర అధికారుల నుంచి ఇక్కడ విచారణ చేస్తున్న అధికారులకు ఫోన్లు వచ్చాయి. అప్పటి వరకు లారీలను సీజ్ చేస్తామని ప్రకటించిన అధికారులు మాట మార్చి విచారణ తదుపరి సీజ్ చేస్తామని తెలిపారు. ఎలాంటి బిల్లులు లేకుండా పెద్ద మొత్తంలో బెల్లం దించుతున్నది వాస్తవమే అని తేలినప్పటికి ఇంకా విచారణ ఏముంటుందని, కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గుడుంబా మహమ్మారిని తరిమికొట్టేందుకు నల్ల బెల్లాన్ని నిషేందించాలని ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖలకు ఆదేశాలు ఇచ్చారని పండుగలు, పూజల అవసరనిమిత్తం దుకణాల్లో ఒక్కటి రెండు కాటన్లకు తెల్ల బెల్లం మాత్రం విక్రయించవచ్చని అంతకు మించి ఉంటే కేసులు నమోదు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.

అనారోగ్యంతో వ్యాపారి ఆత్మహత్య

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన గూడూరి సురేందర్ (42) అనే వ్యాపారి అనారోగ్యంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గాంధీచౌరస్తాలో రెడిమెడ్ దుకాణాన్ని నిర్వహిస్తూ భార్యా, పిల్లలను పోషిస్తున్నాడు. కొంత కాలంగా కామెర్ల వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్య పరీక్షలు చేయించుకున్నా వ్యాధి నయం కాకపోవడంతో మనస్తాపానికి గురైన సురేందర్ గురువారం ఉదయం ఇంట్లో నుంచి తన ద్విచక్రవాహనంపై వెళ్లాడు. దుకాణం తీయకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబీకులు అతని కోసం గాలింపు చేపట్టారు. పట్టణ శివారులో ఉన్న కార్గిల్‌లేక్ వద్ద ద్విచక్రవాహనం ఉండటం, చెరువులో చెప్పుల జత ఉండడంతో కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సురేందర్ మృతదేహాన్ని బయటకు తీయించారు. భార్య ఉమ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

వ్యభిచార గృహాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని సుభాష్‌నగర్, కృష్ణనగర్‌లో వ్యభిచార గృహాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు చేశారు. పలువురిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కరీంనగర్‌లోని సుభాష్‌నగర్, కృష్ణనగర్‌లో వ్యభిచారం నడుస్తుందన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు వ్యభిచార గృహాలపై దాడులు చేశారు. సుభాష్‌నగర్‌కు చెందిన మహిళ కొద్ది నెలలుగా వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తోంది. గురువారం సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆమె ఇంటిపై దాడి చేయడంతో ఒక యువతి, హైదరాబాద్‌లోని జీడిమెట్లకు చెందిన నగల సందీప్‌రెడ్డి పట్టుబడ్డాడు. సందీప్‌రెడ్డితోపాటు వ్యభిచార గృహం నిర్వాహకురాలిని అదుపులోకి తీసుకుని కరీంనగర్ మూడవ ఠాణా పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బొమ్మకల్ గ్రామపంచాయతి పరిధిలోని కృష్ణనగర్‌లో కూడా వ్యభిచారం నడుస్తుందన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ బృందం ఒక ఇంటిపై దాడి చేయగా ఇద్దరు మహిళతోపాటు ఒక విటుడు పట్టుబడ్డాడు. కృష్ణనగర్‌కు చెందిన మహిళ కొన్నేళ్లుగా వ్యభిచారం నిర్వహిస్తూ డబ్బులు సంపాదిస్తోంది. గురువారం కూడా వ్యభిచారం నడిపిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. మానకొండూర్ మండలం ఊటూర్ గ్రామానికి చెందిన సంగెం నాగయ్య అనే విటుడితో పాటు నిర్వహకురాలిని అదుపులోకి తీసుకొని రూరల్ పోలీసులకు అప్పగించారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ దాడులలో టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, కరీంనగర్ రూరల్ ఎస్‌ఐ తిరుమల్ సిబ్బంది పాల్గొన్నారు.

భూ తగాదాల్లో ఇరు వర్గాల దాడులు

● హత్యాయత్నం చేశారని ఒక వర్గం ఆరోపణ



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమ్మయ్య, రాజ్‌కుమార్

హుజూరాబాద్ రూరల్: హుజూరాబాద్ పట్టణ పరిధిలోని గణేశ్‌నగర్ వద్ద ఉన్న ఓ భూమి వివాదంలో రెండు కుటుంబాలు పరస్పరం దాడికి పాల్పడ్డాయి. బాధితులు పోలీసులను ఆశ్రయించారు. గన్నారపు ఐలయ్య, రవీందర్ ఇద్దరూ అన్నదమ్ములు. 20 ఏళ్ల క్రితం మైసయ్య అనే వ్యక్తి దగ్గర ఐలయ్య, రవీందర్‌లు భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. భూమిని చదును చేస్తుండగా ఆభూమి తమదేనని రంగాపూర్ గ్రామానికి చెందిన బండి సమ్మయ్య కుటుంబం వచ్చి ఐలయ్య వర్గంపై దాడికి పాల్పడ్డారు. దీంతో ఐలయ్య టౌన్ సీఐ రమణమూర్తికి ఫిర్యాదు చేశాడు. ఐలయ్య కుటుంబ సభ్యులు కూడా తమపై హత్యాయత్నానికి పాల్పడ్డారని బండి సమ్మయ్య, భార్య, కొడుకు, కోడలు ఆరోపిస్తున్నారు. 208ఎ సర్వే నంబరులో తమకు భూమి వస్తుందని తమ కుటుంబ సభ్యులపై క్రిమిసంహారక మందు తాగించి దాడి చేశారని వారు తెలిపారు. పోలీసులు సమ్మయ్య కుటుంబాన్ని హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. సమ్మయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు అందలేదని సీఐ తెలిపారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్: మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామ రైల్వేస్టేషన్లో మంగళవారం అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తి రైల్లో నుంచి కింద పడి మృత్యువాత పడ్డాడు. కాజీపేట వైపు వెళ్లే గుర్తు తెలియని రైల్లో నుంచి కింద పడ్డాడని, వయస్సు 35సంవత్సరాలు, బ్లూ కలర్ ఫుల్ షర్టు, యాష్ కలర్ ప్యాంట్ వేసుకొని ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో భద్రపరిచినట్లు తెలిపారు.

తెలంగాణకు పట్టిన శని కేసీఆర్

● తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పిశాచా? ● సీఎం వాఖ్యలు న్యాయవ్యవస్థను కించపరిచేలా ఉన్నాయి
● 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు పరాజయం తప్పదు ● సీఎల్పీ ఉపనేత టి జీవన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

కరీంనగర్ టౌన్: ఎన్నో ఆశలు, ఆశయాలతో ఏర్పడిన తెలంగాణకు కేసీఆర్ శనిలా దాపురించారని కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉపనేత టి జీవన్‌రెడ్డి విమర్శించారు. కరీంనగర్‌లోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌తో కలిసి గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్‌శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను విలీనం చేయడంపై కోర్టు స్పందన చూసిన కేసీఆర్ బుధవారం పాత్రికేయుల సమావేశంలో మతిభ్రమించి మాట్లాడారన్నారు. సీఎం హోదాలో ప్రభుత్వ ప్రక్రియకు ఎమైనా అడ్డంకులు, సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించేందుకు ప్రయత్నించాల్సింది పోయి, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలను బాధ్యులను చేస్తూ కాంగ్రెస్‌ను పిశాచిగా పోల్చడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీమాంధ్రలో పార్టీకి నష్టం వాటిల్లుతుందని అంచనా వేసినప్పటికీ తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించిన కాంగ్రెస్ విద్యార్థుల ఆత్మబలి దానాలకు ముగింపు పలకాలని తెలంగాణ ఇచ్చిందన్నారు.

● వారసత్వ ఉద్యోగాల బాధ్యత ఎవరిది?..

సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత కేసీఆర్‌ది కాదా అని ప్రశ్నించారు. సీఎంగా బాధ్యతలు తీసుకున్న వెంటనే సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు ఇస్తే ఇప్పుడీ సమస్య వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. రెండేళ్లు కాలయాపన చేసి, సింగరేణి కార్మిక సంఘాల ఎన్నికలు దగ్గరపడ డంతో రిటైరుమెంట్ వయసును రెండేళ్ల నుంచి ఏడాదికి కుదించి వారసత్వ ఉద్యోగాలను తెరపైకి తెచ్చారని ఆరోపించారు. వారసత్వ ఉద్యోగాలకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు. తెలంగాణ కార్మిక సంఘం కార్మికులు అంతర్గత కుమ్ములాటలతో కోర్టును ఆశ్రయిస్తే దాన్ని కూడా కాంగ్రెస్‌కు ఆపాదించడాన్ని ఖండించారు. ఉద్యోగాల క్రమ బద్ధీకరణ, కొత్త ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో రిజర్వే షన్లను పాటించకపోవడంతో కోర్టు జోక్యం చేసుకుం టుందని తెలిపారు. సీఎం చేసిన వాఖ్యలు న్యాయవ్యవస్థను కించపరిచేలా ఉన్నాయని విమర్శించారు. రిజర్వేషన్లను పాటించకపోవ డంతో ఎస్సీ, ఎస్టీ, అల్పసంఖ్యాక వర్గాలకు తీవ్ర నష్టం వాటిల్లు తోందన్నారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ఉద్యోగాల భర్తీని కాంగ్రెస్ అడ్డుకుంటుందని సీఎం అనడం సరి కాదని స్పష్టం చేశారు.

● న్యాయస్థానాన్ని ఆశ్రయించే వీలుంది..

సమాజంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ మాత్రమే లేవని, బాధితులెవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయించే వీలుంటుందనే విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని జీవన్‌రెడ్డి సూచించారు. 2013 భూసేకరణ చట్టం రూపకల్పనలో భాగస్వాములైన కేసీఆర్ ఆ చట్టాన్ని ఉల్లంఘించి 123 చట్టాన్ని తీసుకురావడాన్ని కోర్టు తప్పుపట్టిందని, దీంతో 2017లో రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టానికి రూపకల్పన చేసిందన్నారు. రీడిజైనింగ్ కారణంగానే ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం జరుగుతోందని, కాళేశ్వరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించే అవకాశమున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ డీపీఆర్ సమర్పించలేదని ఆరోపించారు. ప్రాజెక్టులు, ఉద్యోగాలను అడ్డుకుంటున్నారని సీఎం కేసీఆర్ అబద్దాలతో ఇంకెన్నాళ్లు ప్రజలను మభ్యపెడతారని ప్రశ్నించారు. ఇసుక దోపిడీదారులెవరో ప్రజలకు తెలుసునని, లారీ డ్రైవర్ గౌడ్ కావడంతో పొన్నం ప్రభాకర్‌కు హస్తముందని చెబుతున్నారన్నారు. ఇసుక క్వారీ ఎవరిదో, సంతోష్‌రావు ఎవరికి దగ్గరి బంధువో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. నేరెళ్ల ఘటన తెలిసి చేసినా, తెలియక చేసినా బాధ్యులను శిక్షించే బాధ్యత ప్రభుత్వానిది కాదా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ తొలి పర్యటన సందర్భంగా కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని చేసిన హామీని నిలబెట్టుకోవాలని పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరాహార దీక్ష చేపడుతానని హెచ్చరించినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ ప్రభుత్వం పక్షాన ప్రకటన చేయాలని లేకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని, జిల్లా ప్రజలు సంఘీభావం తెలుపాలని జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు పరాభవం తప్పదన్నారు.

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సిటీ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్, మాజీ మేయర్ డి శంకర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఆకుల ప్రకాశ్, డీసీసీ అధికార ప్రతినిధి ఒంటెల రత్నాకర్, టీపీసీసీ కార్యదర్శి గందె మాధవి మహేశ్, బీసీసెల్ అధ్యక్షుడు డిందిగాల మదు, తాటికొండ భాస్కర్, బూస అంజయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను చంపడానికే అధికారంలోకి వచ్చారు

● సీఎంపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
● ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం


కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: రాష్ట్రంలోని దళితులను చంపడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం అన్నారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏం చేసినా ఎవరూ మాట్లాడకూడదనే నీచమైన ఆలోచనలో ఉందని ఆరోపించారు. దళితులు గుండాలని మాట్లాడుతున్న ముఖ్యమంత్రి ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన సంగతి మరచి పోయారా అని ప్రశ్నించారు. నిరాహార దీక్షలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొంకూరి సురేందర్, కార్యదర్శి లంకదాసరి కనకయ్య, ఉపాధ్యక్షుడు సుద్దాల లక్ష్మణ్, జిల్లా ఇన్‌చార్జ్ సముద్రాల అజయ్, నగర అధ్యక్షుడు గండి గణేశ్, ప్రధానకార్యదర్శి జీడీ రమేశ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి, నగరఅధ్యక్షుడు కరుణాకర్, జన్నుకరుణాకర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మేడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇదేనా బంగారు తెలంగాణ..?

● బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు ● నేరెళ్ల బాధితులకు పరామర్శ


సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు

వేములవాడ: బంగారు తెలంగాణ అంటే దళితులను పోలీసులు చిత్రహింసలకు గురిచేయడమేనా అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి మురళీధర్‌రావు ప్రశ్నించారు. నేరెళ్ల ఘటన బాధితులను వేములవాడలోని బీజేపీ కార్యాలయంలో గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీసులు పెట్టిన చిత్రహింసలను బాధితులు ఆయనకు వివరించారు. అనంతరం మురళీధర్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇక ప్రజలు కావాలో.. ఇసుక మాఫియా కావాలో ప్రభుత్వం తేల్చుకోవాలన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియానే ప్రభుత్వాన్ని నడిపిస్తోందని, నేరెళ్ల ఉదంతంలో పోలీసుల కిరాతకం, చిత్రహింసల వెనుక టీఆర్ఎస్ హస్తం ఉన్నదని ఆయన ఆరోపించారు. ఖమ్మంలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేరెళ్లలో దళితులు, బడుగులను చిత్రహింసలకు గురిచేసిందని, ప్రజలకు ప్రభుత్వం అందించే బంగారు తెలంగాణ ఇదేనా అని ప్రశ్నించారు. నేరెళ్ల ఘటనపై మంత్రి కేటీఆర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, బాధ్యులైన జిల్లా ఎస్పీతోపాటు పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేరెళ్ల ఘటనపై గవర్నర్‌కు, జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆడెపు రవీందర్, రేగుల మల్లికార్జున్, లింగంపల్లి శంకర్, జంగం రాజేందర్, బండ మల్లేశం యాదవ్, సంటి మహేశ్, కూరగాయల శ్రీశైలం, పెంట నరేశ్ పాల్గొన్నారు.

ఆశాలు ఇతర యూనియన్‌లను నమ్మవద్దు

● ఉమ్మడి జిల్లా ఆశా వర్కర్ల ఇన్‌చార్జ్ కె రాఘవులు

టవర్‌సర్కిల్: ఆశావర్కర్లు ఇతర యూనియన్లను, సంఘాలను నమ్మవద్దని ఉమ్మడి జిల్లా ఆశా వర్కర్ల ఇన్‌చార్జ్ కె రాఘవులు తెలిపారు. నగరంలోని కోతిరాంపూర్‌లో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం ఆశాలకు నెలకు రూ.6 వేల వేతనం పెంచి ఇస్తున్నారన్నారు. కొన్ని యూనియన్లు, సంఘాలు ఆశావర్కర్లను తపుదోవపట్టించి వారి వద్ద సభ్యత్వ రుసుం వసూలు చేసి పబ్బం గడుపుతున్నాయని ఆరోపించారు. అన్ని వేళల టీఆర్ఎస్‌కేవీ అండగా ఉండి, ఆశాల అభివృద్ధికి చేయూతనిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆశాలు రజియాభేగం, రాజమణి, తిరుపతమ్మ, పద్మ, శారద, అంజలి, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

● మంగళవారం 1 ఆగస్టు 2017

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

–బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆత్మ కార్యాచరణ ప్రణాళికకు రూ.84 లక్షల బడ్జెట్



మాట్లాడుతున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : వ్యవసాయ సాంకేతిక యజమాన్య సంస్థ (ఆత్మ) వార్షిక ప్రణాళిక బడ్జెట్ రూ.84 లక్షలు కేటాయించారని ఆయా శాఖలు బడ్జెట్‌ను రైతులకు సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కృష్ణభాస్కర్ ఆదేశించారు. గురువారం సిరిసిల్ల పొదుపు భవన్‌లో ఆత్మ కమిటీ సమావేశం జరిగింది. 2017-18 సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్‌పై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం, పశు సంవర్ధక, మత్స్య , ఉద్యానవన, పట్టు పరిశ్రమలశాఖ ప్రదర్శనలు, శిక్షణ కార్యక్రమాలను రూపొందించాలన్నారు. రైతులకు అనువైన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేయడాన్ని ప్రోత్సహించాలని అన్నారు. రైతులకు పంటల సాగుతో పాటు ఇతర పథకాలను కూడా అందించాలని అన్నారు. వరి, పత్తితో పాటు ప్రత్యామ్నాయ పంటలను కూడా సూచించాలని అన్నారు జిల్లా వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, బీటీఎం రవూఫ్, వ్యవసాయ శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్ రావు, మంజులత, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్‌రావు, జిల్లా పరిశ్రమల అధికారి ఉపేందర్‌రావు, మత్స్యశాఖ డీఎఫ్‌వో విజయ్‌కిరణ్, భగత్, పశు సంవర్ధక శాఖ అధికారి కాంతయ్యసేన, ప్రతీప్‌కుమార్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● రూ 39లక్షల కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన జేసీయాస్మిన్



ఎల్లారెడ్డిపేటలో చెక్కులు అందిస్తున్న జేసీ

ఎల్లారెడ్డిపేట : రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకానలు సద్వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌బాషా కోరారు. గురువారం ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన 77మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన రూ.39 లక్షల 75వేల 200ల రూపాయల చెక్కులను ఆమె పంపిణీ చేశారు. పేదల ఇళ్లల్లో ఆడపిల్లల పెళ్లి అంటేనే ఎంతో భారంగా భావిస్తారని, వారికి ఆర్థికంగా పెళ్లికి చేయూతను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్‌లను ప్రవేశపెట్టాడని, దీని మూలంగా పేదలకు కొంత ఆర్థిక వెసులుబాటు కలుగుతుందన్నారు. అర్హులైన వారు ఈ పథకానికి అర్జీలు పెట్టుకోవాలని సూచించారు. 77 మంది కి ప్రస్తుతం పంపిణీ చేయగా మరికొన్ని కూడా అర్జీలు వచ్చాయని వాటిని పరిశీలించి అర్హులైన వారందరికీ ఇస్తామన్నారు. అనంతరం జడ్పీటీసీ తోట ఆగయ్య మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు సత్వరమే అందుతున్నాయని, మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవచూపుతున్నాడన్నారు. ఏఎంసీ చైర్మన్ సుభాష్, సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ నేవూరి మమత, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు రామ భీమేశ్వర్, నర్సింహరెడ్డి, బాలరాజు నర్సాగౌడ్, పొన్నాల మంజుల, పెంటయ్య, దడిగెల పర్శరాములు, బాలరాజ్‌యాదవ్, నాయకులు ఎల్సాని మోహన్, కొండ రమేశ్, జబ్బార్, నంది కిషన్, కో ఆప్షన్ సభ్యుడు హసన్, పాల్గొన్నారు.

బందోబస్తు మధ్య శంకరయ్య అంత్యక్రియలు

● తమను బయటకు లాగొద్దని బాధితుల గోడు



గన్నెవానిపల్లెలో శంకరయ్య అంత్యక్రియలు

ముస్తాబాద్ : ముస్తాబాద్ మండలం గన్నెవానిపల్లెకు చెందిన గన్నె శంకరయ్య ఇసుక లారీ ఢీకొని బుధవారం రాత్రి మరణించడంతో పోలీసు బలగాలు అప్రమమతమయ్యాయి. గురువారం తెల్లావారుజామున ముస్తాబాద్, గన్నెవానిపల్లె గ్రామాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో ఎస్సైలు ప్రవీణ్, లక్ష్మారెడ్డిలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అనుక్షణం పరిశీలించారు. అంత్యక్రియలు అయ్యేంత వరకు పోలీసులు, రెవెన్యూ అధికారులు గన్నెవానిపల్లెలో ఉన్నారు. అనంతరం ముస్తాబాద్‌లో పార్టీల ధర్నాలు జరుగుతున్న నేపథ్యంలో వారికి నచ్చజెప్పి ధర్నాలను విరమింపజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటించడానికి యత్నిస్తున్న ఫ్లెక్సీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా శంకరయ్య కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. "తమది రైతు కుటుంబమని.. తమ దురదృష్టంతో మానాన్న చనిపోయాడని.. దీనిని రాజకీయం చేసి తమను లాగొద్దని" శంకరయ్య కొడుకు సతీశ్ వేడుకున్నారు. తమ గ్రామస్థుడు తన్నీరు గౌతంరావు అన్ని దగ్గరుండి చూసుకుంటున్నాడని.. మంత్రి కేటీఆర్ స్పందించి వేగంగా ఆస్పత్రిలో చికిత్స అందించినా ఫలితం లేకుండా పోయిందని విలపించారు.

విద్యా'హక్కు' లేదా..?

● ప్రైవేటు పాఠశాలల్లో బలహీన వర్గాలకు అందని ఉచిత విద్య
● అమలుకాని విద్యాహక్కు చట్టం
● ఊసేలేని 25 శాతం సీట్ల కేటాయింపు



వేములవాడ టౌన్ : బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోక నీరుగారిపోతోంది. ఈ చట్టం వచ్చి ఏడేళ్ల కావస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వం లక్ష్యం నెరవేరడం లేదు. ప్రత్యేకించి ప్రైవేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25శాతం సీట్లు కల్పించాలని విద్యాహక్కు చట్టం చెబుతోంది. విద్యాహక్కు చట్టం అమలైతే ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల్లో పేదల పిల్లలకు చదువుకల నెరవేరనుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా స్పందించి అమలు చేయాలని పేద విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. గత ప్రభుత్వాలకు కూడా కోర్టు పలు మార్లు విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోవడం లేదని మొట్టికాయలు వేసిన దాఖలాలున్నాయి. అయిన విద్యాహక్కు చట్టం అమలుకు ఆమడదూరంగానే ఉంది. విద్యాహక్కు చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం వైఫల్యం వల్లనే ఈ చట్టం అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. న్యాయస్థానం ఆదేశించడం వల్ల విద్యాసంవత్సరం అమలవుతుందని ఆశించారు కానీ వారి ఆశలు అడియాశలుగానే మిగిలాయి.

ప్రస్తుతం ఇప్పటికే 2017-18 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. అంతకు ముందుగానే ప్రైవేటు విద్యాసంస్థలన్నీ ప్రైవేటు ఫీజులతో భర్తీ చేసుకున్నాయి. కొన్ని విద్యాసంస్థలు నిబంధనలకు మించి ఎక్కువగా చేసుకుంటున్నాయి. ఎక్కడ కూడా ఉచితంగా పేదలకు సీట్లు ఇచ్చిన దాఖలాలు కనబడటం లేదు. దీంతో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రైవేటు విద్యా అందని ద్రాక్షలాగే మిగిలింది.

అమలైతే వేలాది మంది పేద విద్యార్థులకు లబ్ధి

న్యాయస్థానం తీర్పును అనుసరించి కేంద్ర ప్రభుత్వం దీనిపై మార్గదర్శకాలు జారీ చేస్తే వేలాది మంది పేద విద్యార్థులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. ప్రైవేటు, కార్పొరేట్‌స్థాయి పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థుల కోసం కేటాయించాలి. ఇందులో కూడా రిజర్వేషన్‌ల పరంగా ఎంపిక చేయాలని ప్రభుత్వం సూచించింది. విద్యాహక్కు చట్టం ప్రకారం అనాథలు, ఎయిడ్స్ బాధితులకు ఐదు శాతం, గిరిజనులకు 4 శాతం, బీసీలకు 6 శాతం, ఎస్సీలకు 10 శాతం సీట్లను కేటాయించింది. ఈ విద్యార్థుల ఎంపిక విద్యాశాఖ అధికారులు, పాఠశాల యాజమాన్యం నిర్వహణ కమిటీ సమక్షంలో ఎంపిక చేయాల్సి ఉంటుంది. దీని ద్వారా ఎంపికైన విద్యార్థులు తోటి విద్యార్థులతో సమానంగా కూర్చోబెట్టాలి. కాని ప్రైవేటు విద్యాసంస్థల యాజమన్యాలు దీన్ని పట్టించుకోవడం లేదని పేద విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.

మా దృష్టికి వస్తే చేర్పిస్తాం...

- సురేష్, ఎంఇవో, వేములవాడ



బలహీనవర్గాల పిల్లలు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాంటి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో ఖచ్చితంగా చేర్పిస్తాం. ప్రైవేటు పాఠశాల నిర్వాహకులు నిరాకరిస్తే ఇంగ్లీష్ మీడియం గురుకులాల్లో చేర్పిస్తాం. ఇది ఎక్కడ అమలు కావడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా అమలు జరిగితే బాగుంటుంది. గురుకుల పాఠశాలల్లో విద్యా బోదన బాగుంటుంది. పేద విద్యార్థులు బడీడు పిల్లలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

విద్యాహక్కు చట్టంను అమలు చేయాలి

- ఇల్లందుల సునీత, అయ్యోరుపల్లి



విద్యాహక్కు చట్టం అమలు జరిగితే ఎస్సీ, ఎస్టీ పేద విద్యర్థులకు ఉన్నత విద్యా అందుతుంది. ప్రైవేటు పాఠశాలల్లో ఎస్సీలకు 10 శాతం సీట్లు కల్పించాలి. నిరుపేదలైన ఎస్సీలకు ఉన్న ఎస్సీలకు కార్పొరేట్ స్థాయి విద్యా అందేందుకు వీలుంటుంది. విద్యాహక్కు చట్టం ద్వారా పేద విద్యార్థులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం, అధికారులు దృష్టి పెట్టి విద్యాహక్కును అమలు చేయాలి.

పేదలకు అందని ప్రైవేటు విద్యా..

- పంపరి శంకర్, టీబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కార్యదర్శి



నిరుపేద బీసీ విద్యార్థులకు ప్రైవేట్ విద్యా అందని ద్రాక్షలాగే మిగిలింది. ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తే వేలాది మందికి లబ్ధి చేకూరుతుంది. ఉన్నత చదువులు చదువలేక బడి మాన్పించిన దాఖలాలు జిల్లాలో లేకపోలేదు. బీసీలకు కేటాయించిన 6 శాతం సీట్లను బీసీ పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటారు.

తోక ముడిచిన కాంగ్రెస్..

● గ్రంథాలయం సంస్థ జిల్లా చైర్మన్ ఆకునూరి శంకరయ్య



మాట్లాడుతున్న ఆకునూరి శంకరయ్య

సిరిసిల్ల టౌన్ : ముస్తాబాద్ మండలం పోత్గల్‌లో ఇసుక లారీ ఢీకొని శంకరయ్య మృతిచెందడంతో కాంగ్రెస్ నాయకులు గగ్గోలుపెడుతూ రాస్తారోకో, నిరసనలు చేపట్టారని, అది కాంగ్రెస్ పార్టీ నాయకుడికి చెందిన లారీ అని తెలువగానే కాంగ్రెస్ తోక ముడిచిందని గ్రంథాలయం జిల్లా చైర్మన్ ఆకునూరి శంకరయ్య విమర్శించారు. గురువారం సిరిసిల్ల టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు టీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పోత్గల్‌లో ఇసుక లారీ ప్రమాదంలో శంకరయ్య మృతిచెందగానే కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి హైదరాబాద్‌లో రాస్తారోకో చేసి హడావుడి చేశాడన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడి లారీ అని తెలువగానే రాస్తారోకో విరమించి జారుకున్నాడని ఆరోపించారు. అవకాశం దొరికిందని రాష్ట్ర ప్రభుత్వం, అధికార పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అనవరసర రాద్ధాంతం చేసిన కాంగ్రెస్‌కు కనువిప్పు కలిగిందని అన్నారు. సెస్ మాజీ వైస్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ మృతి చెందిన శంకరయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి టీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజల ఆదరణ కోసం కాంగ్రెస్ ఆరోపణలు చేస్తోందన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడెక్కడ క్వారీలు ఏర్పాటు చేశారో అందరికీ తెలుసన్నారు. ఆనాడు ఇసుక లారీలను పట్టుకోగా దౌర్జన్యంగా ఆర్డీవో కార్యాలయం నుంచి తీసుకెళ్లగా అప్పటి ఆర్డీవో సునంద వారిపై కేసులు పెట్టిన సంగతి మరిచారా అని గుర్తు చేశారు. ప్రజాక్షేత్రంలో టీఆర్ఎస్ తప్పు చేసి ఎన్నడూ నిలబడదని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జింధం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, వైస్ చైర్మన్ తవుటు కనకయ్య, సెస్ వైస్ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్, మహిళా సంక్షేమ శాఖ రెండు జిల్లాల ఆర్గనైజర్ గుగులోత్ రేణా, కౌన్సిలర్లు మంచె శ్రీనివాస్, రిక్కుమల్ల సంపత్, యెల్లె లక్ష్మినారాయణ, రాపెల్లి లక్ష్మినారాయణ, నాయకులు గడ్డం నర్సయ్య, భైరి ప్రభాకర్, బొల్లి రాంమోహన్, అన్నారపు శ్రీనివాస్, కల్లూరి రాజు, కొండ శ్రీనివాస్, తాటికొండ వెంకన్న, గడ్డం భూంరెడ్డి పాల్గొన్నారు.

ఇసుక క్వారీలను బంద్ చేయాలి

● రాజన్న సిరిసిల్ల జిల్లా పరిరక్షణ సమితి కన్వీనర్ వేణు

సిరిసిల్ల టౌన్ : ఇసుక క్వారీలను వెంటనే బంద్ చేయాలని లేకుంటే లారీలను తగలబెట్టినట్టే ప్రభుత్వాన్ని తగల బెడుతారని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిరక్షణ సమితి కన్వీనర్ బుస్సు వేణు హెచ్చరించారు. గురువారం సిరిసిల్లలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ధనిక రాష్ట్రంలో మీరు కాకపోతే మరొకరు అభివృద్ధి చేస్తారన్నారు. ఇసుక లారీలతో ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఇసుక క్వారీలతో మంత్రికి సంబంధం ఉందని ప్రతిపక్షాలు గగ్గోలుపెడుతున్నాయని అన్నారు. నిజంగా మంత్రికి సంబంధం లేకుంటే క్వారీలను నిలిపివేయాలని సంబంధం ఉంటే మౌనంగా ఉండాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో విందులు, వివాహాలకు వచ్చిన మంత్రికి నేరెళ్ల సంఘటన బాధితులను పరామర్శించే సమయం లేదా అని ప్రశ్నించారు. ఇసుక లారీల ప్రమాదాలను నివారించలేకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరి లారీలైన ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు కుసుమ విష్ణుప్రసాద్, జల్గం ప్రవీణ్, భైరవేని రాము, మునిగెల రాజు, ప్రశాంత్, హరీష్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి





గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్న గ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్‌ఆర్‌ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడురా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!



మీకుతెలుసా?


'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.



రంగులు వేయండి



బొమ్మ గీయండి



ఔనా!

- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.





శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

క్రియేటివ్ డైరక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

PRASADS 8.45,8.45,8.45,9.30,12.15,12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45
PVR 10.10,1.35,4.10,7.35,10.45
PVR బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR 10.10,12.45,4.20,7.15,10.50
PVR 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX 10.10,1.20,4.20,7.20,10.30
INOX 10.00,3.50,6.50,10.00
Cinemas AMEERPET 10.10,1.20,7.35,10.50
Cinemas SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis 10.00,4.20,7.20,10.40
Cinépolis 10.00,4.20,7.40,10.40
Cinépolis 10.10,4.10,7.30,10.45
TIVOLI సికింద్రాబాద్ - 10.40,1.40,4.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
10.00,4.20,7.30,10.20
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
- 11.00,2.15,6.00,9.15
ASIAN MULTIPLEX - 10.30,4.30,7.40,10.40
ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN - చింతల్ 11.15,6.30
ASIAN - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా 70 ఎ/సి - బహుదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినీమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30
మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మి ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర

పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట

ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్

సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
శ్రీదేవి - నిజామాబాద్
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - నేరేడుచర్ల
లక్ష్మిశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
బృందావన్ - ఆర్మూర్

శ్రీనివాస - భీంగల్
ఆనంద్ - భూపాల్‌పల్లి
లక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి - శంకరంపేట్
నటరాజ్ - హుజురాబాద్
సాయికృష్ణ - పరిగి
సంతోష్ - రామయంపేట్
శివరామకృష్ణ - వేములవాడ
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు 70 ఎ/సి - చర్ల

అన్నపూర్ణ - ముల్కానూర్
మహేశ్వరి- రాయకల్
నటరాజ్ ఎ/సి - పరకాల
శాంభవి - ఖాజీపేట్
సత్యనారాయణ - మద్దూరు
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
లక్ష్మి - ఏటూరినాగారం
రాంరాజ్ - నర్సంపేట్
అన్నపూర్ణ - చేల్పూర్

సాయిరాం - పోచంపల్లి
రాఘవేంద్రా - మక్తాల్
మోహన్ - కెసముద్రం
సినీమ్యాక్స్ - జహీరాబాద్
వెంకట్రామ - మహబూబాబాద్
హరిహర - జమ్మికుంట
భారతీయ - వర్ధన్నపేట
ముకుంద్ ఎ/సి - మేడ్చల్

RK Media - 7799777904

విజయవంతమైన 2వ వారం



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 4.45PM
PVR మాదాపూర్ - 10. 20PM
PVR బంజారాహిల్స్ - 1.00PM
PVR పంజాగుట్ట ఎ/సి - 4.10PM
PVR కూకట్‌పల్లి - 4.20,10.45PM
INOX బంజారాహిల్స్ - 1.00,6.55
Cinemax ఎ/సి - అమీర్‌పేట్ - 4.25PM
Cinemax శామీర్‌పేట్ - 10.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.25PM
Cinépolis మల్కాజ్‌గిరి 10.30PM
Cinépolis ఎ/సి - అత్తాపూర్ 7.25PM
Cine Planet - కొంపల్లి 1.40,10.40
దిల్‌సుఖ్‌నగర్ - 11.00,7.50
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
ASIAN - ఉప్పల్ 1.45,4.40,10.35
CINEPRIDE 11.15,2.30,6.15,9.15
ASIAN ఎ/సి - కూకట్‌పల్లి 1.50,7.20
ASIAN - అత్తాపూర్ 1.40,10.15
ASIAN RADHIKA ఎ/సి - కాప్రా 1.45PM
MULTIPLEX ఎల్.బి.నగర్ - 4.45,10.45
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC **ప్రతిమ** 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
SVC **కృష్ణ** కళామందిర్ 70 ఎంఎం ఎ/సి - జనగాం
SVC **శ్రీతిరుమల** 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
Dolby Atmos Sound System

వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
తిరుమల ఎ/సి - ఉట్నూరు

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి

నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి రాంనగర్

మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి
శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంత - చేవెళ్ళ

రాయచూర్
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



INDRA CINEMAS **రామకృష్ణ**
70 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15
తారకరామా - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 9.00,11.45, 12.00,2.30,2.45, 5.15,5.30,8.00,8.15,11.00
బిగ్ స్క్రీన్: 12.30,4.00,10.15
PVR 10.05,11.05,11.40,12.45,1.45, 2.20,3.50,4.50,6.55,7.55,10.00,11.00
PVR 10.15,12.55,4.00,4.30,7.35,11.10
PVR 10.10,11.05,1.15,1.45, 4.20,4.50,7.25,7.55,10.30,11.00
PVR 10.00,10.35,11.05,1.15,1.45,2.25, 3.35,4.50,5.30,6.40,7.15,7.55,9.45,10.20,11.00
INOX 10.05,10.15,10.40,12.40, 1.15,3.40,4.20,6.40,7.25,9.40,10.00,10.30
INOX 9.45,10.35,12.45,1.30, 3.45,4.30,6.45,7.30,9.45,10.30
Cinemax AMEERPET 10.00,10.30,1.00,1.50,4.10,7.20,7.50,10.40
Cinemax SHAMEERPET 10.00,10.45,1.00,4.10,7.20,7.45,10.40
Cinépolis 9.40,10.20,11.30,12.10, 1.30,3.20,4.107.50,9.25,10.15,11.00
Cinépolis 9.40,10.40,12.30,1.30, 3.40,4.40,6.50,7.50,10.00,11.00
Cinépolis 9.20,10.20,11.00,12.30,1.30, 2.10,3.40,4.40,6.50,7.50,10.00,11.00
TIVOLI సికింద్రాబాద్ - 11.00,1.50, 4.10,4.45,7.00,7.45,10.00,10.45
Cine Planet 10.40,1.35,4.35,7.20,10.25
11.00,1.10,2.00,4.10,5.00,8.00,10.40,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.15,9.15
ASIAN ఉప్పల్ - 10.35,1.35, 1.55,4.45,7.30,7.40,10.40
11.30,2.45,6.20,9.45
ASIAN 10.40,1.45,4.50,10.20
ASIAN 10.30,1.25,4.50,7.25,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.40,1.40,7.40,10.40
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 2.15,6.15,9.15
Cinetown 11.15,2.30,6.15,9.15
MULTIPLEX 11.00,1.50,7.30,10.30
ASIAN ఎ/సి - చింతల్ 2.30,9.30
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఏషియన్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్


స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
షామా సినిమా - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
మెట్రో - బహదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.00,9.00

జెమిని పిక్చర్ ప్యాలెస్ - వరంగల్
దేవి కాంప్లెక్స్ - వరంగల్
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం
తిరుమల - నిజామాబాద్
మమత ఎ/సి - కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
నటరాజ్ - నిజామాబాద్
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - తాండూరు
పరమేశ్వరి- కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
లక్ష్మి 70 ఎ/సి - కొప్పల్
దుర్గా కళామందిర్ - జగిత్యాల
శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ
మీరాజ్ సినీమాస్ - గుల్బర్గ
ముక్తా ఎ2 - గుల్బర్గ
అమర్ 70 ఎ/సి - బాల్కి
మంజునాథ్ - సింధనూర్
జయశ్రీ ఎ/సి - షాపూర్
వెంకటేశ్వర - బసవకళ్యాణి
అమర్ ఎ/సి - గంగావతి
ఎస్ఎన్‌టి - రాయచూర్

INDRA FILMS RELEASE

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,5.15,8.00,10.45

PVR ఇన్ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40

PVR బంజారాహిల్స్ -1.00,4.05,7.35

PVR సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40

PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

అమీర్‌పేట్ 1.30,7.40,10.30

శామీర్‌పేట్ 1.40,7.40

Cinépolis 1.30,7.15,10.45

Cinépolis సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00

Cinépolis సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45

TIVOLI 1.50,7.45,10.30

Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

మీరాజ్ సినీమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25

T ఎ/సి - 2.00,6.00,9.00

INOX జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40

INOX 1.20,4.20,7.20,10.20

ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30

ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30

ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20

ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00

MULTIPLEX BVK L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15

ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15

ASIAN 11.00,1.25,7.40,10.00

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20

ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

SVC దేవి 70 ఎ/సి - జనగాం

SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజిపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
శ్రీలక్ష్మి - డోర్నకల్
దుర్గ ఎ/సి - బోనకల్
తిరుమల - ములుగు

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల
బాలాజీ - దమ్మపేట
లక్ష్మిశ్రీనివాస - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్
వెంకటేశ్వర - పెబ్బేరు

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
వెంకటేశ్వర - ఆమన్‌గల్
అచ్చిరెడ్డి - హాలియ
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు
కమల ఎ/సి - భైంసా

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణబసవేశ్వర - సింధనూర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,6.20,9.20
సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్ 2.15,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్ 2.15,7.45	దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.50
PVR - మాదాపూర్ 4.10,10.30	- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
PVR - బంజారాహిల్స్ 10.15,7.55	- ఉప్పల్ 10.50,7.40
PVR - పంజాగుట్ట 11.00,7.25	జిపిఆర్ - కూకట్‌పల్లి 4.40
PVR - కూకట్‌పల్లి 12.40,7.15	- అత్తాపూర్ 10.50,4.30
INOX - బంజారాహిల్స్ 1.30,7.40	- కాప్రా 10.50,4.40
INOX - కాచిగూడ 1.00, 7.10	- దిల్‌సుఖ్‌నగర్ 11.15
AMEERPET - అమీర్‌పేట్ 10.45,10.50	- ఎల్.బి.నగర్ 2.10.,7.45
SHAMEERPET - శామీర్‌పేట్ 4.50	షా - చింతల్ 11.15,6.15
Cinépolis - కూకట్‌పల్లి 11.00,6.30	శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మల్కాజ్‌గిరి 11.10,7.35	ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinépolis అత్తాపూర్ 2.10,10.30	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI - సికింద్రాబాద్ 11.00,1.40	ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్
Cine Planet - కొంపల్లి 10.45,7.40	

రాధికా - వరంగల్	తేజా మ్యాక్స్ - సూర్యాపేట్	మహేశ్వరి - కొత్తగూడెం
నర్తకి ఎ/సి - ఖమ్మం	కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ	భద్రాద్రి - భువనగిరి
రాజా డీలక్స్ - కరీంనగర్	శ్రీనివాస - సిద్దిపేట	నటరాజ్ - జగిత్యాల
అశోకా - నిజామాబాద్	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ - జడ్చర్ల
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	రాజేష్ - గోదావరిఖని	శ్రీనివాస - మహబూబాబాద్

నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్న 35 ఎంఎం ఎ/సి అబిడ్స్ - 11.30,2.30

అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.30AM

రేపటి నుండి:

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15AM
సినీప్లానెట్ - కొంపల్లి 11.15AM
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 11.00AM

రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - వరంగల్
కిన్నెరసాని 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి
బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణ్‌పేట్
రాజారమేష్ 70 ఎంఎం ఎ/సి - ఆర్మూర్
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - సత్తుపల్లి
శ్రీగణేష్ 70 ఎంఎం ఎ/సి - షాద్‌నగర్
చంద్రహాస్ 70 ఎంఎం ఎ/సి - గంగావతి

Releases - 9296509333 / 9989522999

నేడే బ్రహ్మాండమైన విడుదల



చిన్మయానంద ఫిలింస్, త్రూ పిఆర్‌కె ఫిలింస్ రిలీజ్ - 9154578901

లక్ష్మీకళా - మూసాపేట్ 11.30AM

విజయలక్ష్మి మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15AM

మహేశ్వరి ఎ/సి - మహబూబ్‌నగర్	తిరుమల 70 ఎంఎం ఎ/సి - ఉట్నూర్
రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి	రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - వరంగల్
బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణపేట	

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహా నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15AM
సినీప్లానెట్ మల్టీప్లెక్స్ - కొంపల్లి 11.00AM

PRASADS ఎ/సి - 12.45PM	INOX ఎ/సి - 4.30PM	ఇసిఐఎల్ - 11.15AM
PVR ఎ/సి - 05.00PM	INOX ఎ/సి - 11.00PM	ASIAN ఎ/సి - 11.00AM
PVR ఎ/సి - 01.30PM	Cinépolis ఎ/సి - 2.00PM	ASIAN ఎ/సి - 10.50PM
PVR ఎ/సి - 10.30PM	Cinépolis ఎ/సి - 3.30PM	

రామకృష్ణ - వరంగల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట	కృష్ణప్రియ - కోదాడ
కిన్నెరసాని - ఖమ్మం	మహేశ్వరి - మహబూబ్‌నగర్	N CINEMAS 9000181796	

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఉనికి కోసమే కాంగ్రెస్ రాజకీయ విన్యాసం

● అభివృద్ధి చేయలేదనా? హామీలను నిలబెట్టుకోలేదనా? దీక్షలు ● మాజీ ఎంపీ 'పొన్నం' దీక్షపై ఐడీసీ చైర్మన్ 'ఈద' ఆగ్రహం


సమావేశంలో మాట్లాడుతున్న ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి

కరీంనగర్ టౌన్: కాంగ్రెస్ పార్టీ ఇంకా ఉందని చెప్పుకోవడం కోసమే రాజకీయ విన్యాసాలు చేస్తున్నారని, అందులో భాగమే మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మెడికల్ కళాశాల కోసం నిరవధిక దీక్షలు, నేరెళ్లకు ఉత్తమ్‌కుమార్, మీరాకుమార్ రావడమని రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి వాఖ్యానించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో గురువారం నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరెళ్ల ఘటనలో బీసీలను పక్కనబెట్టి ఒక్క దళితులపైనే దాడి జరిగినట్లు లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ కుయుక్తులు చేస్తోందని విమర్శించారు. ఐదు దశాబ్దాలపాటు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మూడేళ్ల టీఆర్ఎస్ పాలనలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, అలాంటి అభివృద్ధి తాము ఎందుకు చేయలేకపోయామనే ఆవేదన, ప్రజలకు ఇచ్చినహామీలను నెరవేర్చలేకపోయామనే ఆందోళనతో నిరాహారదీక్షలు చేపడుతున్నారా చెప్పాలని పొన్నంను ప్రశ్నించారు. ఎస్సారెస్పీ రెండవ దశ పూర్తి చేయలేక పోయామని, నేదునూరు పవర్ ప్రాజెక్టు శిలాఫలకానికే పరిమితం చేశామని, సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి జిల్లాకు కేంద్రం మంజూరీ చేసిన సైనిక్ స్కూల్‌ను చిత్తూరు తరలించి జిల్లాకు అన్యాయం చేశారని ఇప్పుడు నిరాహార దీక్షలు చేపడుతున్నారా అని ప్రశ్నించారు. కేసీఆర్ 20 ఏళ్ళ వయసు నుంచి తెలంగాణ కోసం అనేక అవమానాలను ఎదుర్కొని, అనేక ఇబ్బందులు పడి తెలంగాణ సాధించినందుకా మీరు నిరాహార దీక్షలు చేస్తోందని ఎద్దేవా చేశారు. రెండేళ్ళలో ప్రాజెక్టులు పూర్తిచేస్తే ఇక నూకలు చెల్లుతాయనే భయంతో దీక్షలు చేస్తున్నారో కాంగ్రెస్ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 10ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో 39 కోట్ల 60 లక్షలను ఇసుక ద్వారా రాష్ట్రానికి ఆదాయం సమకూరితే మూడేళ్ల టీఆర్ఎస్ పాలనలో 1,029 వేల కోట్ల ఆదాయం వచ్చినందుకా మీరు ధర్నాలు, నిరాహార దీక్షలు చేస్తున్నది అంటూ కాంగ్రెస్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటికి తాము కట్టుబడి ఉన్నామని, సీఎం కేసీఆర్ కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరీ చేస్తామని చేసిన ప్రకటన మేరకు ఉమ్మడి జిల్లాలో ఎక్కడో ఒకచోట మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల సంఘటన దురదృష్టకరమని, ఆనుకోని సంఘటనపై క్షుద్రరాజకీయాలు చేస్తున్నారని టీఆర్ఎస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రవిశంకర్ ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో కారంచెడు, చుండూరు సంఘటనలను ఉదహరిస్తూ దళితుల పట్ల ఇప్పుడు వారు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. సిరిసిల్లకు లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను తీసుకు వచ్చి పచ్చి అబద్దాలాడించారని, ప్రశాంతంగా ఉండే సిరిసిల్లలో కల్లోలం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దళితుల కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక గురుకులాలను ప్రారంభించారని, మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తున్నారని, సాంస్కృతిక సారథిలో 350 మంది దళితులకు ఉద్యోగాలిచ్చారని అన్నారు. 90శాతం సబ్సిడీతో ట్రాక్టర్లను ఇస్తుందని చెప్పారు. ఇప్పటికైనా బురదజల్లే ప్రయత్నాలను కాంగ్రెస్ నాయకులు మానుకోవాలని రవిశంకర్ సూచించారు. ఈ సమావేశంలో నాయకులు వై.సునీల్‌రావు, ఎడ్ల అశోక్, చీటి రాజేందర్‌రావు, గుంజపడుగు హరిప్రసాద్, లంక రవీందర్, సాదవేని శ్రీనివాస్, మైకేల్ శ్రీను, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

7న చంద్రగ్రహణం

● ఆలయాల మూసివేత

ధర్మపురి: చంద్రగ్రహణం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, అనుబంధ ఆలయాలు ఈ నెల 7న సోమవారం ఉదయం 11 గంటలకు మూసివేసి మరునాడు 8న మంగళవారం ఉదయం 7-30 గంటలకు తెరుస్తారని దేవస్థానం కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ నాయిని సుప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయాలు తెరచిన తరువాత ప్రత్యేక పూజల అనంతరం 10 గంటల నుంచి భక్తులకు దర్శనం కోసం అనుమతి ఉంటుందని ఆమె వివరించారు.

కొండగట్టులో..

మల్యాల: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయాన్ని చంద్రగ్రహణం దృష్ట్యా ఈ నెల 7న మూసివేయడం జరుగుతుందని ఈవో అమరేందర్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మలు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 1-30 గంటలకు మూసివేయడం జరుగుతుందన్నారు. తిరిగి మంగళవారం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ, పూజల అనంతరం ఉదయం 9 గంటలకు ఆలయాన్ని తెరుస్తారని తెలిపారు.

రాజీవ్ రహదారిని

జాతీయ రహదారిగా గుర్తించేందుకు హామీ

● పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపీ వినోద్ కుమార్ ● సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ రహదారి బీవోటీ ఒప్పందంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించినందున ఆ కాంట్రాక్టును రద్దుచేస్తే కాంట్రాక్టర్‌కు నష్ట పరిహారం చెల్లించాల్సి ఉంటుందని, పక్షం రోజుల్లో ఇందుకు ఒక మార్గాన్ని అన్వేషించి ఆ తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కరీంనగర్ ఎంపీ బి వినోద్‌కుమార్ కోరిన విధంగా జాతీయ రహదారిగా గుర్తింపు ఇస్తామని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారు. గురువారం పార్లమెంట్‌లో కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్ రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా గుర్తించాలనే అంశాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జాతీయ రహదారుల విషయంలో తెలంగాణ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చాలా రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేశారని అయితే అతి ముఖ్యమైన రాజీవ్ రహదారిని కూడా ఆ జాబితాలో చేర్చాల్సి ఉందని అన్నారు. హైదరాబాద్ నుంచి సిద్ధిపేట, కరీంనగర్, రామగుండం మీదుగా 240 కిలోమీటర్ల నిడివిలో ఉన్న రాజీవ్ రహదారి అత్యంత ప్రాధాన్యమైనదని, 82 కిలోమీటర్ల నిడివిలో 60 మలుపులతో ఇది అత్యంత ప్రమాదకరంగా నిర్మించారని ఈ విషయంలో గతంలో అసెంబ్లీలో చర్చ జరిగి ఒక ప్రత్యేక కమిటీని వేసినా ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని బీవోటీ పద్ధతిలో నిర్మించిందని చెప్పారు. వెంటనే దీనిని జాతీయ రహదారిగా గుర్తించి మలుపులను తొలగించి పునర్నిర్మించాల్సిన అవసరం ఉన్నదని వినోద్ కుమార్ వివరించారు. దీంతో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందిస్తూ బీవోటి ద్వారా ఈ రహదారిని నిర్మించినందున కాంట్రాక్టు ఒప్పందం రద్దు చేస్తే నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంటుందని, 15 రోజుల్లోగా ఇందుకు ఏదో ఒక మార్గాన్ని అన్వేషిస్తామని హామీ ఇచ్చారు.

తెలంగాణకు లైఫ్‌లైన్ కాళేశ్వరం ప్రాజెక్ట్

ప్లానింగ్ కమిషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బీపీ ఆచార్య

రామడుగు: తెలంగాణకు లైఫ్‌లైన్ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిలుస్తుందని సీనియర్ ఐఏఎస్, ప్లానింగ్ కమిషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బీపీ ఆచార్య అన్నారు. మండలంలోని లక్ష్మీపూర్ వద్ద కాళేశ్వరం ప్రాజెక్ట్ 8వ ప్యాకేజ్ కింది చేపడుతున్న పంప్ హౌస్, టన్నెల్ హౌస్, సర్జిపూల్ నిర్మాణాలను సీనియర్ ఐఏఎస్ అధికారుల బృందం పరిశీలించింది. సీనియర్ ఐఏఎస్, ప్లానింగ్ కమిషన్ ప్రిన్స్‌పాల్ సెక్రెటరీ బీపీ ఆచార్య నేతృత్వంలో పలు శాఖల ప్రిన్సిపాల్ సెక్రెటరీలు వచ్చి పనులను పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ సీఈ వెంకటేశ్వర్ ప్రోజెక్టర్ ద్వారా చేపట్టిన పనుల వివరాలతో పాటు పనుల్లో చేపడుతున్న ఆత్యాధునిక సాంకేతిక విధానాలను వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లో ఎస్సారెస్పీ వరదకాలువ, మిడ్ మానేర్, ఎగువమానేర్, ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ల బాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. మార్చి వరకు ప్రాజెక్ట్ పనులు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు వివరాలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆచార్య విలేకరులతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా కోటి ఎకరాల మాగాణికి నీరందుతుందని అన్నారు. మాడ్రన్ తెలంగాణకు దేవాలయంగా నిలుస్తున్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై డ్యాకుమెంటరీ చేసి విడుదల చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఐఏఎస్ అధికారులు డీఎండీ ఎక్కా, కే రామకృష్ణారావు, శ్రీలక్ష్మి, సవ్యసాచిఘోష్, పార్థసారథి, ఎస్‌డీ ఉమ్మర్ జలీల్, ఆధార్ సింహ, సీఈ వెంకటేశ్వర్లు, ఈఎన్ఎస్ మురళీధర్, ఈఈ శ్రీధర్, డీఈఈలు వసంతరావు, నర్సింగరావు, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తహసీల్దార్ ముబీన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

వేమునూర్‌లో రెగ్యులేటర్... మేడారంలో టన్నెల్ పరిశీలన

ధర్మారం: ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో గల కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి అనుబంధంగా నిర్మిస్తున్న మండలంలోని మేడారం అండర్ టన్నెల్ నిర్మాణ పనులను ఐఏఎస్ అధికారుల బృందం గురువారం పరిశీలించింది. మొదటగా పెద్దపల్లి జిల్లాలోని పాలకుర్తి మండలం వేమునూర్‌లో రెగ్యులేటర్, ధర్మారం మండలం మేడారం వద్ద 6 ప్యాకేజీ నిర్మాణ పనులను బృందం సభ్యులు పరిశీలించారు. సాయంత్రం సమయంలో బృందం సభ్యులు మేడారం సొరంగంలో ప్రవేశించి పంప్‌హౌస్ పనులను పరిశీలించారు. ఎల్లంపల్లి నుంచి 6 ప్యాకేజీ మీదుగా 7, 8 ప్యాకేజీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. టన్నెల్ నిర్మాణ పనులపై ఐఏఎస్ బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్ట్ సీఈ వెంకటేశ్వర్లు, ఎస్ఈ వెంకటరాములు, ఈఈ శ్రీధర్, డీఈఈ నర్సింగారావు, పెద్దపల్లి డీసీపీ విజయేందర్‌రెడ్డి, ఏసీపీ సింధూశర్మ తదితరులు ఉన్నారు.

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr
2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above
3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above
4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these
5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks
6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term investment credit lending in agriculture, contributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI
7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters
8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these
9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these
10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch,

BANK PO/ CLERKS EXAM SPECIAL

RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these
11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969
12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above
13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%
14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None
15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods
16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these
17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these
18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these
19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these
20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these
21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above
22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these
23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these
24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these
25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these
26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these
27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these
28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) d	14) b	19) a	24) a
1) a	5) e	10) d	15) e	20) a	25) b
2) e	6) a	11) b	16) a	21) e	26) b
3) e	7) a	12) e	17) a	22) a	27) b
4) d	8) a	13) b	18) b	23) b	28) a

ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. ఫాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం ఫాస్ఫేట్ బి) కాల్షియం ఫాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. ఫాస్పారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే ఫాస్పరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. ఫాస్పరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెప్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్‌ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్‌ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్‌ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89

గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.

డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్

ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్



ఎన్‌ఐఇఎల్‌ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్‌ఎస్‌ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

రాజన్న సన్నిధిలో నేడు లఘు దర్శనం

● అమ్మవారికి ప్రత్యేక పూజలు

వేములవాడ: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో 4వ తేదీ శుక్రవారం లఘు దర్శనం అమలు చేయనున్నారు. మూలా నక్షత్ర యుక్త శ్రావణ వరలక్ష్మీ శుక్రవారం సందర్భంగా గర్భగుడి దర్శనాలను నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఉదయం, సాయంత్రం శ్రీరాజరాజేశ్వరీదేవి అమ్మవారికి, సాయంత్రం శ్రీమహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆయన వివరించారు.

ప్రభుత్వ పాఠశాలకు గులాబీ రంగు

వీర్నపల్లి : వీర్నపల్లి మండలంలోని మద్దిమల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరికి టీఆర్ఎస్ పార్టీకి చెందిన గులాబీ రంగు వేయడం విమర్శలకు తావిచ్చింది. గ్రామంలోని పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూ 6 లక్షలు నిధులు మంజూరు కాగా దానిని కాంట్రాక్టర్ నిర్మించి గులాబీ రంగు వేశాడు. అయితే పాఠశాల కమిటీ తీర్మానం లేకుండా గులాబీ రంగులు వేయడంపై గ్రామస్థులు, కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎంఈవో మంకు రాజయ్య ఫిర్యాదు చేశారు. పాఠశాల కమిటీ తీర్మానం మేరకే రంగులు వేయాల్సి ఉంటుందని లేకుంటే చర్యలు తీసుకుంటామని ఎంఈవో స్పష్టం చేశారు.



మద్దిమల్ల పాఠశాలకు వేసిన గులాబీ రంగు

తొండ తెచ్చిన తంటా..

● మూడు గంటలు నిలిచిపోయిన విద్యుత్ సరఫరా



స్తంభంపై చిక్కుకుని మృతిచెందిన తొండ

వేములవాడ: చిన్న ప్రాణి కారణంగా ఏర్పడిన తంటా మూడు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని భగవంతరావునగర్, జాత్రా గ్రౌండ్, చెక్కపెల్లి రోడ్డు, పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో బుధవారం రాత్రి ఏడు గంటల నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సెస్ కార్యాలయ సిబ్బంది స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం, ఆ వెంటనే మళ్లీ సరఫరా ఆగిపోవడం ఇలా దాదాపు మూడు గంటల పాటు సాగింది. దీంతో అసలు సమస్య ఏమిటి, ఎక్కడ ఇబ్బంది ఉంది అని తెలుసుకోవడానికి సెస్ సిబ్బంది అష్టకష్టాలు పడ్డారు. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. చివరకు చెక్కపెల్లి రోడ్డులోని ఓ విద్యుత్ స్తంభంపై ఫేజ్, న్యూటల్ మధ్య తొండ పడి చనిపోయినట్లు గుర్తించి తొలగించారు. దీంతో సుమారు మూడున్నర గంటల హైరా నా అనంతరం రాత్రి పది గంటల తదుపరి విద్యుత్ సరఫరా పునరుద్ధరించగలిగారు.

'బేటి బచావో... బేటి పడావో' రాఖీలు

● తల్లి పాల అవశ్యకతను చాటాలి ● కలెక్టర్ కృష్ణభాస్కర్



మాట్లాడుతున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : బాలికల ప్రాముఖ్యతను చాటే విధంగా 'భేటి బచావో... భేటి పడావో' రాఖీలను అందిస్తూ గ్రామస్థాయిలో అంగన్‌వాడీ టీచర్ల ద్వారా అవగాహన పెంపొందిస్తామని కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. గురువారం సిరిసిల్ల పొదుపు భవన్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లకు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాల అవశ్యకతను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ముర్రు పాలను మురుపాలుగా పుట్టిన బిడ్డకు గంటలోపే తాగించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. రక్షా బంధన్ రోజు జిల్లాలో 4 వేల రాఖీలను భేటి బచావో... భేటి పడావోపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రాథమిక పాఠశాలల బాలికలతో ప్రజాప్రతినిధులకు ప్రభుత్వశాఖలో ఉన్న అధికారులకు కట్టేవిధంగా ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా, సంక్షేమ రీజినల్ అర్గనైజర్ గుగులోతు రేణ, ఇన్‌చార్జి డీఎంఅండ్‌హెచ్‌వో చంద్రశేఖర్, జిల్లాసంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి ఎల్లయ్య, సీడీపీవో స్వప్న, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



పాల్గొన్న సూపర్‌వైజర్లు

శుభ ప్రదం.. వరలక్ష్మి వ్రతం

జిల్లాలో సామూహిక కుంకుమార్చనలకు ఏర్పాట్లు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: శ్రావణమాసంలో పున్నమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతం జరుపుకోవడం ఆచారం. వరలక్ష్మీ వ్రతం జరుపుకోవడం వల్ల లక్ష్మీదేవి ధనం, భూమి, విద్య, ప్రీతి, కీర్తి, శాంతి, తృష్టి, పుష్టి, మొదలైన అష్ట ఐశ్వర్యాలు ప్రాప్తిస్తాయని భక్తులు నమ్ముతారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకోవడానికి మహిళలందరూ సిద్ధమయ్యారు. శ్రావణ మాసంలో రెండో శుక్రవారం ఉందనగానే ఇంటి గుమ్మాలు, మండువాలను, పసుపు, కుంకుమ, పూలు, మామిడితోరణాలతో అలంకరిస్తారు. వ్రతాల కోసం దేవాలయాలను ముస్తాబు చేస్తారు.

బంగారంతో పూజలు..

ఇత్తడి, రాగి చెంబులతో కొబ్బరికాయ ఉంచి కలశ రూపంతో అమ్మవారిని వరలక్ష్మీ తల్లిగా భావించి చీర, రవికెలు, తియ్యని పదార్థాలు నైవేద్యాలతో పూజలు చేస్తారు. వీటితోపాటు బంగారంతో చేసిన వరలక్ష్మీ రూపం కలిగిన బిల్లలతో పూజచేయడానికి ఇష్టపడతారు. వరలక్ష్మీ వ్రతంలో బంగారు ఆకులు, బిల్లలతో పూజలు చేయడం కొందరు ప్రత్యేకతగా భావిస్తారు.



వరలక్ష్మి వ్రతంలో మహిళలు

వరలక్ష్మి వ్రతం రోజు చేయవల్సిన పనులు

●వరలక్ష్మి వ్రతం ముందురోజే ఇల్లంతా శుభ్రం చేసి ముగ్గులు పెట్టుకోవాలి. వ్రతం చేసే చోట వరలక్ష్మి దేవికి చక్కని వేదిక అమర్చాలి. పూలు పండ్లు, మొదలైన పూజ ద్రవ్యాలు అందుబాటులో ఉంచుకోవాలి.

● పాయసం, పులిహోర, పిండి వంటలు, అన్నం, కూరలు, తాంబులాలు, సిద్ధం చేసుకోవాలి.

● దారం తొమ్మిది వరుసలుగా తీసిపెట్టుకొని వాటిని పసుపు రాసి, చిన్న పూలు తొమ్మిది తీసుకొని, కంకణాలకు ముడివేయాలి. వరలక్ష్మి దేవికి దగ్గరగా, కలశంకు దగ్గరగా ఒక పక్కన ఏర్పాటు చేసుకోవాలి.

ఆరోగ్యాన్నిచ్చే వంటలు

శ్రావణమాసం పూజల మాసం. వ్రతాలు శుభకార్యాల మాసంగా జరుపుకుంటారు. కొత్తగా పెళ్లైన వారు గౌరి వ్రతం చేస్తే, అప్పటికే పెళ్లైన వారు వరలక్ష్మి వ్రతం చేస్తారు. శ్రావణ మాసంలో చేసే వంటలు కూడా ఆరోగ్యాన్నిస్తాయి. లక్ష్మిదేవికి తొమ్మిది రకాల పిండి వంటలను నివేదించి కుటుంబ సభ్యులంతా ప్రసాదంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని భక్తుల నమ్మకం. లక్ష్మిదేవికి నైవేద్యంగా సమర్పించే వంటల్లో శనగపప్పుతో తయా రు చేసే, పూర్ణంతో చేసే బచ్చాలు, పోలేలు వల్ల ప్రొటీన్‌లు సమృద్ధిగా వస్తాయి. బియ్యం పెసరపప్పుతో తయారు చేసే వంటకం వల్ల మేధస్సు వికసిస్తుంది. మినప, శనగపప్పుతో చేసే గారెల్లో ఎన్నో ప్రొటీన్లు ఉంటాయి. మరిగించిన పాలతో నెయ్యి కలిపి తయారు చేసే పరమాన్నం వల్ల కాల్షియం లభిస్తుంది. బియ్యం పాలు, నెయ్యి, పెసరపప్పు, కిస్మిస్, మిర్యాలతో చేసే చక్కర పొంగలి వల్ల అవయవాలు చురుకుగా పని చేస్తాయి. పులిహోరలో వేసే వేరుశనగ పప్పు, పసుపు, ఇంగువ వ్యాధి నిరోధక శక్తి పెంచుతుంది. పెసరపప్పుతో తయారు చేసే పెసర గారెలు కూడా ప్రొటీన్లను అందిస్తుంది. గోధుమ, పంచదారతో తయారు చేసే గోధుమ ప్రసాదం కూడా శరీరానికి శక్తినిస్తుంది.



వరలక్ష్మీ వ్రతం శుభాలకు నెలవు..
- నాగుల రేవతి సంతోష్



వరలక్ష్మీ వ్రతం శుభాలను కలిగిస్తుంది. ఎంతో కాలంగా సామూహికంగా అమ్మవారి నామాలతో కుంకుమార్చనలు చేయడం మనస్సుకు ఆనందాన్ని కలిగిస్తుంది. వరలక్ష్మీ వ్రతమే కాదు శ్రావణమాస మంతా సంతోషాన్ని ఇచ్చే రోజులుగానే చెప్పుకోవచ్చు.

కుటుంబం సుఖసంతోషాలతో ఉండడానికి ..
- పోకల లావణ్యసుమన్



శ్రావణమాసంలో కుటుంబ సుఖ సంతోషాల కోసం వరలక్ష్మీ వ్రతం ఆచరిస్తుంటాం. ప్రతి ఒక్కరూ దేవాలయాల్లో వరలక్ష్మీ వ్రతాలను ఆచరించడం జరుగుతుంది. ఉదయం నుంచే వరలక్ష్మీ వ్రతం రోజు సందడిగా ఉంటుంది.

సర్వ శుభాలు సిద్ధిస్తాయి..
- మిట్టపల్లి కవిత కాశీనాథ్



శ్రావణ మాసంలో అమ్మవారి వ్రతం వల్ల సర్వ శుభాలు సిద్ధిస్తాయి. వరలక్ష్మీ వ్రతం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుం టాం. శ్రావణ మాసంలో అమ్మవారిని కొలిస్తే ఎంతో పుణ్యఫలం దక్కుతుంది.

పైప్ నాడమ్ కంపోస్ట్ సిస్టం ఏర్పాటు

- ఆదర్శ గ్రామంలో నూతన విధానాన్ని ప్రారంభించిన డిపిఓ



నాడమ్ కంపోస్టు సిస్టమ్ పరీక్షిస్తున్న అధికారులు

తంగళ్లపల్లి: తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయడానికి తక్కువ ఖర్చుతో 'పైప్ నాడమ్ కంపోస్టు సిస్టమ్'ను డీపీఓ వేముల శేఖర్ ప్రారంభించారు. జాతీయ పురస్కారం పొందిన తంగళ్లపల్లి మండలం కస్బేకట్కూర్ గ్రామంలో గురువారం రోజు పైప్‌నాడమ్ కంపోస్టు సిస్టమ్ ఏర్పాటు చేసి పరీక్షించారు. ఇదివరకే వేలాడే చెత్తబుట్ట లు.. స్వచ్ఛతకు మారు పేరుగా నిలిచిన తెచ్చుకున్న కస్బేకట్కూర్ గ్రామం ఈ విధానంతో మరోమారు మన రాష్ట్రంలో మొదటగా అమలు చేస్తూ ఆదర్శంగా నిలవనుంది. ఈ సందర్భంగా డీపీవో మాట్లడుతూ స్వచ్ఛతకు మారు పేరుగా నిలుస్తున్న గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మదన్‌మొహన్, ఈఓపీఆర్డీ రవీందర్, సర్పంచ్ పొన్నం మంజుల, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.